www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -276 ఆదివారం 11 జనవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## అదుపులోకి వచ్చిన బ్లో ఔట్

**పూర్తిగా ఆగిపోయిన మంటలు**

**స్వదేశీ పరిజ్ఞానంతోనే అదుపుచేసిన ఓఎన్‌జిసి**

**ఊపిరి పీల్చుకున్న చుట్టుపక్క గ్రామాల ప్రజలు**



కోనసీమ,జనవరి 10:
డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ వద్ద బ్లోఔట్ మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం శకలాలను పూర్తిగా తొలగించిందని.. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే ఓఎన్జీసీ సిబ్బంది మంటలార్పిందని తెలిపారు. అతి తక్కువ సమయంలోనే ప్రమాదాన్ని నియంత్రించి,మిగతా 2లో...

## వైద్యులు సామాజిక బాధ్యత మరవ వద్దు

**సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలి**

**ఫెలోస్ ఇండియా కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్,**జనవరి 10ప్రజావినికిడి,**
ప్రజలు, సమాజంపై వైద్యులు తమ బాధ్యతను ఎప్పటికీ మరచిపోవద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వైద్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలని.. అయితే, ప్రజల నాడి పట్టుకోవడం మరిచిపోవద్దని సీఎం సూచించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి మిగతా 2లో...




## హెచ్-1 వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

**అమెరికా విదేశాంగ శాఖ కీలక నిర్ణయం**

వాషింగ్టన్,**జనవరి 10ప్రజావినికిడి,**
అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులు పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ తాజాగా వెల్లడించింది. కొత్త రేట్స్ మార్చ్ 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. హెచ్-1బీ, ఎల్-1 సహా పలు రకాల వీసా దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను వేగవంతం చేసేందుకు అమెరికా ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును చార్జ్ చేస్తుంటుంది. హెచ్-1బీ లాంటి వీసాల విషయంలో గతంలో మిగతా 2లో...



## సోమ్‌నాథ్ చేరుకున్న ప్రధాని మోడీ

**సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో ప్రాల్గొననున్న మోడీ**

అహ్మదాబాద్,**జనవరి10 (జర్నలిస్ట్ వార్త):**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్ తదితరులు ప్రధానిమిగతా 2లో...




## తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

**ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి**

**హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాఉటకు సహకరించండి**

**ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి**


న్యూఢిల్లీ,**జనవరి 10ప్రజావినికిడి,**
తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని.. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్లో ప్రి బ్జడెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ఆయనతెరాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మిగతా 2లో...

## మహిళా అధికారిపై తప్పుడు వార్తలు

**వారి కుటుంబాలు ఎంతగా బాధపడతాయో తెలియదా**

**కొడుకు చనిపోవడంతోనే నేను సగం చచ్చిపోయా**

**మీడియా కథనాలపై మంత్రి కోమటిరెడ్డి అసహనం**



హైదరాబాద్,**జనవరి 10ప్రజావినికిడి,**
కొందరు మంత్రులపై ఇటీవల వస్తున్న ఆరోపణల్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. కుటుంబాలను ఇబ్బందిపెట్టేలా రాతలు రాయొద్దని హితవు పలికారు. మహిళా ఐఏఎస్‌పైనా దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. మహిళా అధికారులపై పలు మీడియా సంస్థల్లో తప్పుడు కథనాలు ప్రసారం కావడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. మహిళా అధికారులపై చెప్పలేని భాషలో కొన్ని ఛానల్స్, సోషల్ మీడియాలో వార్తలుమిగతా 2లో...

## సంక్రాంతి రద్దీ

**వరుసగా రెండోరోజూ పెరిగిన రద్దీ**

**హైదరాబాద- విజయవాడ మధ్య వాహనాలు బారులు**

**ప్రత్యామ్నాయ రూట్లలో వెల్లాలని పోలీసుల సూచన**



హైదరాబాద్,**జనవరి 10ప్రజావినికిడి,**
సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లేవారితో హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. వరుసగా రెండో రోజు శనివారం ఉదయం హైవేపై దారి పొడవునా వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్, పంతంగి టోల్ ఎ÷-లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. మరోవైపు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. మిగతా 2లో...

## గొడవలు పడితే నష్టపోయేది తెలుగువారే



**జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి మాట్లాడరు**

**నదీ తీరాల్లోనో నాగరికత వెల్లి విరిసింది**

**సింధూ నాగరికత గురించి జగన్ చదివితే మంచిది**

**మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి,**జనవరి 10ప్రజావినికిడి,**
నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు. పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌తో స్వార్థరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టిపనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని,మిగతా 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అదుపులోకి వచ్చిన బ్లో ఔట్

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. కష్ట సమయంలో సమర్థవంతంగా పనిచేసిన అధికారుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈనెల 5న ఓఎన్జీసీ యాజమాన్యంలోని మోరి-5 బావిలో గ్యాస్ లీక్ కారణంగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దాదాపు 20 మీటర్ల ఎత్తున భారీ అగ్నికీలలు ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటల నేపథ్యంలో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామాలకు చెందిన సుమారు 500- 600 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీని సమన్వయం చేసి మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మంటలను అధికారులు అదుపులోకి తెచ్చారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు ఈరోజు (జనవరి 10) ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. బ్లోఔట్ పూర్తిగా అదుపులోకి వచ్చింది. బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఓఎన్జీసీ
నిపుణులు సంబరాలు చేసుకున్నారు. బ్లోఔట్ ప్రాంతంలో స్వీట్స్ తినిపించుకుని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామ ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇకపై ఓఎన్జీసీ కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేయాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం, ఢిల్లీ, ముంబై నుంచి వచ్చిన నిపుణులు, స్థానిక అగ్నిమాపక దళాలు కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు శనివారం ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. బ్లోఔట్ పూర్తిగా అదుపులోకి వచ్చింది.

# సోమ్‌నాథ్ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)



సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సోమనాథ్‌కు ప్రధాని బయలుదేరారు. ప్రధాని తన పర్యటనలో ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొనున్నారు. అనంతరం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో పాల్గొంటారు.సోమనాథ్ ఆలయంపై 1026లో గజనీ మహ్మద్ దాడి చేసి విధ్వంసం చేశాడు. పలువురు విదేశీ పాలకులు కూడా ఆలయంపై దాడి చేసి దోచుకున్నారు. అప్పట్నించి ఆలయ పునరుద్ధరణ పనులతో సోమనాథ్ ఆలయం తన వైభవాన్ని చాటుకుంటూనే ఉంది. అయితే మొదటిసారి జరిగిన దురాగతానికి వెయ్యేళ్లు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరుతో ఏడాదంతా వివిధ కార్యక్రమాలను తలపెట్టారు. ఈనెల 8 నుంచి 11 వరకూ వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది సాధువులు ఈ ఉత్సవాల్లో పాల్గొని ఆలయ ఆవరణలో జరిగే 72 గంటల ఓంకార (క్షప) ఉచ్ఛరణ కార్యక్రమంలో పాల్గొనున్నారు. సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా డ్రోన్ షో, మంత్ర పఠనం ప్రత్యేక ఆకర్షణలు కానున్నారు.సర్దార్ పటేల్ సారథ్యంలో 1951లో ఆలయ పునర్నిర్మాణం జరిగి భక్తుల సందర్శన కోసం తలుపులు తెరుచుకున్నారు. 2026లో 75వ వసంతానికి చేరుకోవడంతో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 'భారతీయ నాగరికత అజేయ సంకల్పం, బలానికి గొప్ప నిదర్శనం సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం. మన ఆధ్యాత్మిక సంప్రదాయానికి శక్తివంతమైన చిహ్నం. సంపూర్ణ విశ్వాసం, ఉత్సుకత, భక్తితో యావద్దేశం స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను జరుపుకొంటోంది' అని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.సోమనాథ్ ఉత్సవాల్లో భాగంగా జనవరి 11వ తేదీ ఉదయం 9.45 గంటలకు జరిగే శౌర్యయాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనున్నారు. సోమనాథ్ ఆలయాన్ని శతాబ్దాలుగా కాపాడుకుంటున్న యోధుల సంస్మరణగా ఈ శౌర్యయాత్ర నిర్వహిస్తున్నారు. ధైర్యం, త్యాగం, శౌర్యానికి ప్రతీకలుగా 108 అశ్వాలు ఈ యాత్రలో పాల్గొంటాయి. సాయంత్రం జరిగే ఓంకార మంత్రోచ్ఛరణ కార్యక్రమంలోనూ ప్రధాని పాల్గొంటారు. ఆలయ చరిత్ర, భారతదేశ సమున్నత ఆధ్యాత్మిక విలువలపై జరిగే పబ్లిక్ ప్రోగ్రాంలో ఆయన ప్రసంగిస్తారు.

## తెలంగాణలోని ప్రాజెక్టులకు
# ఆర్థిక సాయం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఒక దేశం కేంద్ర-రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బ్జడెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని నమ్ముతున్నానని భట్టి అన్నారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుండి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి.రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము. విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్‌బీఆర్ఎం పరిమితుల నుంచి మినహాయించాలి. తెలంగాణలో ప్రస్తుతం 1000కి పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు. అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము. కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గించి, ఆ రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాము. ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది. దాదాపు రూ1,55,000 కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి. లేదా వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి. తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాము. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2: దీనికి సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి. హైదరాబాద్‌లో ఐఐఎంఏర్పాటును ప్రకటించాలి. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలి. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలి.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45,000 కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్లు కేటాయించాలన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో మా అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.. అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

-----

# హెచ్-1 వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

2,805 డాలర్లుగా ఉన్న ప్రీమియం ఫీజు ప్రస్తుతం 2,965కి పెరిగింది. విదేశీ ఉద్యోగుల వీసా దరఖాస్తు పరిశీలనను వేగవంతం చేసేందుకు అమెరికా సంస్థలు ఈ ఫీజును చెల్లిస్తుంటాయి. ఇక ఎఫ్-1, జే-1వంటి వీసాల ప్రీమియం ఫీజు కూడా 1,965 డాలర్ల నుంచి 2,075 డాలర్లకు పెరిగింది. 2023 జూన్ నుంచి 2025 జూన్ మధ్య కాలంలో పెరిగిన ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ పేర్కొంది. జాబ్స్ మారే వారు, వీసాలను రెన్యూవల్ చేసుకునే విదేశస్తులపై ఈ పెంపు భారం పడనుంది. ఫీజు పెంపుతో వచ్చే అదనపు నిధులతో తమ కార్యకలాపాలను మరింత సరళతరం చేసేందుకు వినియోగిస్తామని ప్రభుత్వం తెలిపింది. వీసా దరఖాస్తుల బ్యాక్‌లాగ్స్ తగ్గడంతో పాటు వీసా దరఖాస్తుల పరిశీలన ఇతర సేవలు మరింత వేగవంతం అవుతాయని చెప్పింది. వీసా సేవలకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ధరలు సరిదిద్దడమే తమ లక్ష్యమని కూడా వెల్లడించింది. వలసల కట్టడికి ఇప్పటికే అమెరికా ప్రభుత్వం వివిధ మార్గాలను అనుసరిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. వీసా నిబంధనలు ఉల్లంఘిస్తే చిక్కులు తప్పవని ఇటీవల భారతీయ ఎంబసీ ఎక్స్ వేదికగా హెచ్చరించిన విషయం తెలిసిందే.

# వైద్యులు సామాజిక బాధ్యత మరవ వద్దు







(మొదటి పేజీ తరువాయి)

ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గుండె జబ్బులను నివారించే మిషన్‌లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాలసీలు మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని.. సూచనలు ఇవ్వాలని సీఎం పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు.. వైద్యులు స్వచ్ఛందంగా సీపీఆర్ నేర్పిస్తే చాలా మంది ప్రాణాలు కాపాడగలరని సీఎం అభిప్రాయపడ్డారు.
తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ.. సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌నని సీఎం వ్యాఖ్యానించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్యులు కలిసి పనిచేద్దామని సీఎం అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ అనుబంధ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలోనే అత్యుత్తమంగా తెలంగాణ ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

# గొడవలు పడితే నష్టపోయేది తెలుగువారే

(మొదటి పేజీ తరువాయి)

నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు అన్నారు. సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని దిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి
ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. నదులు ఎక్కడ పుడతాయో, నాగరికత ఎక్కడ మొదలైందో జగన్ కి తెలియదని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ కు కనీసం సింధూ నాగరికత గురించి కూడా అవగాహన లేదని మండిపడ్డారు. నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు నదీతీరాల వెంబడి ఉన్నందునే అభివృద్ధి చెందాయని అన్నారు. అంతేకాదు లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలు నదీ పరివాహక ప్రాంతంలోనే ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ప్రజలు బుద్ధి చెప్పినా.. రాజధానిపై ఇప్పటికీ విషం చిమ్ముతూనే ఉన్నారని జగన్ పై నిప్పులు చెరిగారు చంద్రబాబు. లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైకాపా నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగ చేసుకుంటున్నాం కాబట్టే రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం.. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తామని పేర్కొన్నారు.ఏపీలో రానున్న రెండేళ్లలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించాం. దేశంలోనే ఉద్యానవన రంగంలో అగ్రస్థానంలో ఉన్నాం. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్-1గా నిలుస్తాం. దేశంలో ప్రతి రాష్ట్రం మనల్ని చూసి నేర్చుకునేలా ముందుకు సాగుతాం. నీటి విషయంలో గొడవలకు పోతే నష్టపోయేది తెలుగు ప్రజలే. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు బాగుండాలనుకోవడం తప్పా?. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్న విషయం ఆయనకి అర్థం కావడం లేదు. రాయలసీమకు నీరు అందించామన డానికి పట్టిసీమే ప్రత్యక్ష ఉదాహరణ. పట్టిసీమ ద్వారా రాయలసీమపై మాకున్న చిత్తశుద్ధిని చాటుకున్నాం. అందుకే ప్రజలు మా పాలన కోరుకున్నారు. పట్టిసీమ వల్లే రాయలసీమలో ఉద్యానరంగం అభివృద్ధి పూర్తి చేయకుండా 2020లోనే నిలిపివేశారు. రాయలసీమ లిఫ్ట్ పేరుతో స్వార్థ రాజకీయాలు చేస్తున్నారు. కేవలం మట్టి పనులు చేసి రూ.900 కోట్లు బిల్లులు క్లయిమ్ చేసుకున్నారంటే ఆ ప్రభుత్వంలో దోపిడి ఏ విధంగా జరిగిందన్న విషయం ప్రజలు గమనించారు. రాయలసీమను రత్నాల సీమగా మార్చే సత్తా మాకుంది. తెలంగాణతో మాకు ఉన్న సమస్యలు పరిష్కరించుకుంటాం. రాజకీయాల కోసం సెంటిమెంట్లు రెచ్చగొట్టం' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

# మహిళా అధికారిపై తప్పుడు వార్తలు

(మొదటి పేజీ తరువాయి)

రాయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. మహిళా అధికారులను బదిలీ చేసే అధికారం సీఎంకే ఉంటుందని.. జిల్లా మంత్రులకు చెప్పి ముఖ్యమంత్రి బదిలీ చేయరని స్పష్టం చేశారు. ఎంతో కష్టపడితే ఐఏఎస్, ఐపీఎస్ అవుతారని.. అలాంటి వారిపై అభాండాలు వేయొద్దని హితవుపలికారు. మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రశంసలు సహజమని.. వాటిని తాము తట్టుకుంటామని.. కానీ ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీ ఎలా తట్టుకుంటుందని మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నించారు. 'మా మీద వేస్తే మేము, మా కుటుంబసభ్యులు, బంధువులు బాధపడతారు. రాసినవారు మేము చేసినట్లు చూశారా?.. దేవుడు అంటే నాకు నమ్మకం.. నేను తెలిసి ఏ తప్పు చేయను. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయా. ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. నన్ను అవమానించి ఏం సాధిస్తారు?. నేను తప్పు చేస్తే దేవుడు శిక్షిస్తాడు' అని అన్నారు. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తప్పుడు వార్తల మీద విచారణ జరిపించాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు. సినిమా టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కొమటిరెడ్డి స్పందిస్తూ.. సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం మానేసినట్లు తెలిపారు. సినిమా టికెట్ల ధరల పెంపుపై తన దగ్గరకు రావొద్దని చెప్పానని.. దీంతో ఎవరూ తనను కలవడానికి రావడం లేదని చెప్పారు. పుష్ప సినిమా సందర్భంగా ఓ మహిళ చనిపోవడం బాధాకరమన్నారు. అప్పటి నుంచే టికెట్ల రేట్ల పెంపు
కోసం తన దగ్గరకు రావొద్దని చెప్పానని ఆయన అన్నారు. నిన్నటి సినిమాకు టికెట్ల ధరల పెంపు, రేపటి సినిమాకూ టికెట్ రేట్లు పెంచిన విషయం తనకు తెలీదని చెప్పారు. టికెట్ల రేట్ల పెంపుపై తాను సంతకం చేయలేదని స్పష్టం చేశారు. ఆ విషయంలో ఏం జరుగుతుందో తెలీదని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు.
సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వాహనాలతో రోడ్లపై రద్దీ పెరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. బాటిల్ నెక్ ప్లేస్ ఉన్న వద్ద జామ్ ఎక్కువ అవుతోందన్నారు. ఈసారి 12 లక్షల వాహనాలు వెళతాయని అంచనా వేసినట్లు తెలిపారు. ఈరోజు నుంచి ట్రాఫిక్ జామ్ ఉంటుందని.. రద్దీ ఎక్కువ ఉన్నప్పుడు టోల్ ఛార్జీ లేకుండా గేట్ ఎత్తేయాలని చెప్పామని అన్నారు. ప్రత్యామ్నాయ రూట్స్‌లో ప్రయాణికులు వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు. ప్రతీ 20 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్జంగ÷న్సీ కోసం ఒక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రమాదం జరిగితే అవసరమైతే హెలికాప్టర్‌లో హాస్పిటల్‌కు తరలిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# సంక్రాంతి రద్దీ



(మొదటి పేజీ తరువాయి)

భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవాలని.. గుంటూరు, ఒంగోలు వైపు వెళ్లేవారు సాగర్ హైవే మీదుగా
వెళ్లాలని సూచించారు. సంక్రాంతి సెలవులు ప్రారంభం కావడంతో ఎంజీబీఎస్, జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఉప్పల్, తార్నాక కూడళ్లు సందడిగా మారాయి. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. మరోవైపు రైల్వేస్టేషన్లలో కూడా రద్దీ పెరిగింది. ప్రతి ఆదివారం చౌటుప్పల్‌లో సంత జరుగుతుంది. ఆ రోజు చౌటుప్పల్‌లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఈ ట్రాఫిక్ బాధలు తప్పాలంటే ఇలా కొత్త మార్గాల్లో వెళ్లడం ఉత్తమం అని పోలీసులు సూచించారు. శుక్రవారం సాయంత్రం నుంచే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు. హైవేపై వెళ్లే వాహనాలకు అంతరాయం కలగకుండా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో నారాయణపురం రోడ్డును పోలీసులు మూసివేశారు. వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు చేపట్టినట్లు టోల్‌ప్లాజా నిర్వాహకులు తెలిపారు. సాధారణంగా దిల్‌సుఖ్‌నగర్ నుంచి చౌటుప్పల్‌కు ఒక గంటలో చేరుకోవచ్చు కానీ.. నిరుడు 'భోగి' ముందు రోజు 3 నుంచి 4 గంటల సమయం పట్టింది. అంతకు 2 రోజుల ముందు కూడా చాలా సమయం పట్టింది. శనివారం నుంచి సంక్రాంతి సెలవులు ప్రారంభమవుతుండటంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ భారీగా పెరిగింది. మరోవైపు జాతీయ రహదారిపై అండర్‌పాస్ వంతెన, సర్వీసు రోడ్డు పనులు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇబ్బందులు పడే బదులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లడం మేలని పోలీసులు సూచిస్తున్నారు. హైదరాబాద్ నుంచి గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్లే ప్రయాణికులు నార్కట్‌పల్లి వరకు వెళ్లి అద్దంకి జాతీయ రహదారిపై నుంచి వెళ్తుంటారు. వీరు విజయవాడ హైవే మీదుగా వస్తే హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, చౌటుప్పల్, పంతంగి టోల్‌ఎ÷-లాజా వద్ద రద్దీలో చిక్కుకొనే అవకాశం ఉంటుంది. పదుల కిలోమీటర్లు దూరం పెరిగినా హైదరాబాద్-నాగార్జునసాగర్ హైవే మీదుగా వెళ్తే ప్రయాణం సాఫీగా సాగిపోతుంది. ఓఆర్ఆర్ మీదుగా వెళ్లాలనుకునేవారు బొంగుళూరు గేట్ వద్ద ఎగ్జిట్ తీసుకొని.. నాగార్జునసాగర్ హైవేపైకి వెళ్తే సరిపోతుంది. ఖమ్మం, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవచ్చు. నార్కట్‌పల్లి దాటితే వీరికి ట్రాఫిక్ తిప్పలు తప్పినట్లే. హైదరాబాద్ నుంచి భువనగిరి వైపు వెళ్లేందుకు ఓఆర్ఆర్ పైకి వెళ్లి ఘట్‌కేసర్‌లో ఎగ్జిట్ తీసుకొని.. వరంగల్ హైవేలోకి ప్రవేశించొచ్చు. సికింద్రాబాద్, తార్నాక, ఉప్పల్ మీదుగా కూడా నేరుగా భువనగిరికి చేరుకోవచ్చు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 11 జనవరి 2026

# ప్రపంచవ్యాప్తంగా ఘనంగా ప్రవాసీ భారతీయ దివస్ వేడుకలు



**ప్రజావినికిడి, (హైదరాబాద్):**ప్రవాసీ భారతీయ దివస్‌ను భారత్‌లోనే కాకుండా విదేశాల్లో సైతం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ విదేశాల్లో నివసిస్తున్న భారతీయులకు శుభాకాంక్షలు తెలిపారు.భారతీయ ప్రవాసులు భారత్‌ప్రపంచం మధ్య బలమైన వంతెనగా ఉన్నారని ఆయన అన్నారు.ఈ రోజును పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత దౌత్య కార్యాలయాలు పలు కార్యక్రమాలు నిర్వహించాయి. జెనీవాలోని ఐక్యరాజ్యసమితిలో భారత్ శాశ్వత మిషన్ భారీ కార్యక్రమాన్ని నిర్వహించగా, షాంఘైలోని భారత కాన్సులేట్ జనరల్ భారతీయ వ్యాపారోత్సాహం ఏఐ ఆవిష్కరణలపై దృష్టి సారించింది.కాన్సుల్ జనరల్ ప్రతీక్ మాథూర్ హాంగ్‌జౌలో భారతీయ సముదాయం ఏఐ స్టార్టప్‌లతో పనిచేస్తున్న యువ నాయకులతో సమావేశమయ్యారు.భూటాన్‌లోని భారత రాయబార కార్యాలయం ప్రవాసీ భారతీయ దివస్ బంధాలను బలోపేతం చేసే రోజు అని పేర్కొంది. విదేశాంగ మంత్రి డా.ఎస్. జైశంకర్ కూడా ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న సుమారు 3.5 కోట్ల ప్రవాస భారతీయులకు శుభాకాంక్షలు తెలిపారు.1915లో మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికా నుంచి భారత్‌కు తిరిగివచ్చిన రోజును స్మరించుకుంటూ ప్రవాసీ భారతీయ దివస్‌ను జరుపుకుంటారు. ప్రపంచంలోనే అతిపెద్ద భారతీయ ప్రవాస సముదాయం దేశ అభివృద్ధికి విశేషంగా తోడ్పడుతోందని,ఏటా సుమారు 130 బిలియన్ డాలర్ల రిమిటెన్సులు భారత్‌కు పంపుతోందని గణాంకాలు సూచిస్తున్నాయనీ పేర్కొంది.

# రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులుగా దుస్సా జనార్ధన్ ను గెలిపించండి




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్) :**న్యాయవాదుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన సంక్షేమం కోసం నిరంతరం ఉద్యమిస్తున్న ఐఎఎల్ నాయకుడు,ప్రముఖ న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ అభ్యర్థి దుస్సా జనార్ధన్ ను ఓటు వేసి గెలిపించాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) రాష్ట్ర అధక్షులు బొమ్మగాని ప్రభాకర్ కోరారు.హిమాయత్ నగర్ అమృత ఏస్టేట్స్ ఐపీసో కార్యాలయంలో ఐఎఎల్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ, దేశంలోని న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న చరిత్ర ఐఎఎల్ కు ఉందన్నారు.ఈ చారిత్రాత్మకమైన సంఘానికి నాయకుడైన దుస్సా జనార్ధన్ పోరాట రంగంలో ముందున్నారన్నారు. బార్ కౌన్సిల్ సభ్యులుగా మొదటిసారి ఎన్నికైనప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఆయన ఉద్యమాలు చేశారని తెలిపారు. న్యాయవాదుల వృత్తి నైపుణ్యతకు ఐఎఎల్ ఆధ్వర్యంలో నిరంతర శిక్షణ తరగతులు నిర్వహించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. దుస్సా జనార్ధన్ గెలించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కమిటీలు,ఐక్యంగా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని బొమ్మగాని ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఐఎఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వి.కృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇప్పటికే ఐఎఎల్ అభ్యర్థుల పట్ల మంచి అభిప్రాయం ఉందని, జూనియర్,సీనియర్ న్యాయవాదులంతా జనార్ధన్ గెలుపు కోసం మరింత కృషి చేయాలనీ కోరారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు కెవిఎల్, పి.రాములు, జి.రాజశేఖర్, ఓరుగంటి శేషగిరిరావు, పరమేశ్,బొమ్మగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగళ్ళపల్లి గ్రామ శివాలయంలో ప్రత్యేక పూజలు

## వాజేడు బిజెపి మండల అధ్యక్షులు పెద్ది జగపతి బాబు



**ప్రజావినికిడి, (వాజేడు):జనవరి10,** గుజరాత్ లో గల సోమనాథ ఆలయం పునరుద్దరణ జరిగి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం సోమనాథ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొంటున్నారని,ప్రతీ మండల శివాలయంలో ప్రత్యేక పూజలు చేయాలనీ,రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు శనివారం వాజేడు మండలం ప్రగళ్ళపల్లి గ్రామం శివాలయంలో వాజేడు మండల అధ్యక్షులు పెద్ది జగపతి బాబు ఆధ్వర్యంలో సోమనాథ ఆలయ విశిష్టత గురించి ప్రత్యేక పూజలు చేసి ఓంకార జపం చేశారు. ఈ కార్యక్రమంలో వాజేడు మండల ప్రధాన కార్యదర్శి సంద్ర సోమరాజు,సీనియర్ నాయకులు యాలం సుబ్బయ్య,కుమారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి కాలనీలో గంటల తరబడి రోడ్లపై నీటి ప్రవాహం...

## ఇబ్బందుల్లో కాలనీవాసులు ప్రజలు.. -తక్షణమే చర్యలు చేపట్టాలి..


**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణ కేంద్రంలోని పద్మావతి కాలనీలో తాగునీరు వృథగా రోడ్లపై ప్రవహిస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది.రామకృష్ణ థియేటర్ వెనుకవైపు నుంచి రాఘవేంద్ర ఉడిపి హొటల్ వరకు ఉన్న సీసీ రోడ్డు మీదుగా గంటల తరబడి నీరు ప్రవహించడం నిత్య సమస్యగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతిరోజూ ఇదే పరిస్థితి కొనసాగడంతో రోడ్డు మొత్తం బురదమయంగా మారి,ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ముఖ్యంగా వ్యాపారస్తులు తమ దుకాణాల



ముందు నిలిచిన నీటి వల్ల వినియోగదారులు రాక తగ్గిందని వాపోతున్నారు.ఈ సమస్యపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం కనిపించలేదని కాలనీవాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.తాగునీటి పైపుల లీకేజీ కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని అనుమానిస్తున్నారు.
ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి, నీటి లీకేజీని వెంటనే సరిచేసి రోడ్డు మీదుగా నీరు ప్రవహించకుండా చర్యలు చేపట్టాలని పద్మావతి కాలనీ ప్రజలు కోరుతున్నారు.సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# శంషాబాద్ లో నూతన ఫిష్ మార్ట్ ను ప్రారంభించిన

## రాష్ట్ర పశుసంవర్ధ శాఖ క్రీడాల మంత్రి వాటికి శ్రీహరి..






**ప్రజావినికిడి, (శంషాబాద్):జనవరి 10,** శంషాబాద్ పట్టణంలోని రాళ్ళ గూడ సర్వీస్ రోడ్ లో సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ సిద్దేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన ఫిష్ మార్ట్ నురాష్ట్ర పశుసంవర్ధ శాఖ మంత్రి వాటికి శ్రీహరి, రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్,శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ తో కలసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నిరుద్యోగులు స్వయం ఉపాధిని కల్పించుకొని నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. శుభ్రమైన చాపలను వినియోగదారులకు ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,మాజీ జెడ్పిటిసి తన్విరాజ్, మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, సర్పంచులు,లక్ష్మీ లింగమయ్య,ప్రభాకర్ గౌడ్,రాంగోపాల్,గణేష్ గుప్తా,వెంకటేష్ గౌడ్, చంద్రారెడ్డి,మేకల వెంకటేష్,శ్రీనివాస్ గౌడ్,శివాజీ, ఆనంద్, జర్కి రమేష్ పటేల్, మోహన్ రావు, జంగయ్య,రాజు,తాళ్ల నరేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంక్రీట్ మిల్లర్లను పోలీసులు అడ్డుకోకుండా బాధ్యత తీసుకుంటాం

## రాష్ట్ర పశుసంవర్ధక శాఖ క్రీడల మంత్రివర్యులు వాకిటి శ్రీహరి

## అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయనికి 1000 గజాల స్థలం ఇస్తానని హామీ -రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**ప్రజావినికిడి, (శంషాబాద్):జనవరి 10,**
హైదరాబాద్ పరిధిలో కాంక్రీట్ మిల్లర్లను ఆర్టీవోలు,ట్రాఫిక్ పోలీసులు అడ్డుకోకుండా స్పష్టమైన ఆదేశాలు ప్రభుత్వం చేపిచ్చేలా బాధ్యత తీసుకుంటున్నానని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ క్రీడల మంత్రివర్యులు వాకిటి శ్రీహరి కాంక్రీట్ మిల్లర్ అసోసియేషన్కు హామీ ఇచ్చారు.కాంక్రీట్ మిల్లర్ లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం శంషాబాద్ బేగంస్ ఫంక్షన్ హాల్ లో క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి వాకిటి శ్రీహరి, విశిష్ట అతిథిగా ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించడంతోపాటు,ఇటీవల అకాల మరణం పొందిన ఇద్దరు మిల్లర్ మిత్రుల కుటుంబాలకు లక్ష చొప్పున ఆర్థిక సహకారాన్ని అసోసియేషన్ తరపున అందజేసిన చెక్కులను పంపిణీ చేశారు.దీంతోపాటు లేబర్ కార్డులను అసోసియేషన్ ఐడి కార్డులను పంపిణీ చేశారు.మంత్రి ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ,కాంక్రీట్ మిల్లర్ల విషయంలో స్పష్టమైన జీవోను ఇప్పించడమే కాకుండా,పోలీసులు ఆర్టీవోల నుంచి వేధింపులు లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా నాసిరకం పనులకు వేదికగా మారుతున్న ఆర్ఎంసిల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. కాంక్రీట్ మిల్లర్ లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయం నిర్మాణం కోసం ఖర్చు మొత్తం భరిస్తానని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ,కాంక్రీట్ మిల్లర్ లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయం నిమిత్తం 1000 గజాల స్థలం కోసం తన వంతుగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం




అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి నాగరాజు,ప్రధాన కార్యదర్శి గోపాలు మాట్లాడుతూ, పొట్ట కోటి కోసం మహబూబ్నగర్ జిల్లా నుంచి వలస వచ్చే 40 ఏళ్లు గా హైదరాబాద్ నగరాభివృద్ధిలో మా శ్రమ ఎంతో ఉందని గుర్తు చేశారు.అసెంబ్లీ పైకప్పులో లీకేజీలు ఏర్పడితే సున్నపు మెటీరియల్ ని స్లాబ్ పై వేసి దాన్ని పటిష్టం చేయడంలో మా మిల్లర్ల పాత్ర ఉందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలపెట్టిన న్యూ సిటీలోను మిల్లర్ల పాత్ర ఉంటుందని కానీ ఇటీవల కాలంలో ఆర్టీవోలు,ట్రాఫిక్ పోలీసుల వేధింపులు తీవ్రంగా పెరిగాయని వారి ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రి వాకిటి శ్రీహరిఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మిల్లర్లకు మినాయింపు ఇచ్చేలా జీవో తీసుకురావాలని వారి విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో మిల్లర్ అన్నలు స్పష్టమైన హామీ కోసం ఇక్కడికి వచ్చారని వారు వేదిక ద్వారా తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే చరవ చూపు బిల్డర్ల సమస్యను పరిష్కరించేలా చొరవ చూపాలని వారు ప్రత్యేక విజ్ఞాపనలను వినతి పత్రాలను మంత్రికే అందజేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, సీనియర్ నాయకులు గణేష్ గుప్తా,సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు దుడల వెంకటేష్, బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నందకిషోర్ గుప్తా, కాంక్రీట్ మిల్లర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వాకిటి నాగరాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి గోపాల్,కోశాధికారి శీను యాదవ్, ఉపాధ్యక్షులు సుల్తాన్ నాయుడు, సలహాదారులు వీరయ్య,మాధవరెడ్డి, అంచె రాములు, తిరుపతయ్య,వై. శ్రీనివాస్,రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ భరత్ కుమార్, థౌసండ్ అధ్యక్షులు శాంతన్న,ప్రధాన కార్యదర్శి మహా లింగం,ఈస్ట్ జోన్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,కార్యదర్శి శ్రీరాములు,నార్త్ జోన్ అధ్యక్షులు జనార్ధన్, కార్యదర్శి సతీష్,వెస్ట్ జోన్ అధ్యక్షులు రాములు యాదవ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ లతోపాటు గ్రేట్ హైదరాబాద్ పరిధిలోని కాంక్రీట్ మిల్లర్ లేబర్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ గొటిక గోపాల్ రెడ్డి**

**అయ్యవారిపల్లి గ్రామంలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం - ఏబీవీ హాస్పిటల్ వైద్య బృందం చేత వైద్య పరీక్షలు**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**యాంత్రికమయమైన జీవన విధానంలో ప్రజలు ఎల్లప్పుడూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు చొరవ చూపాలని ఆరోగ్యమే మహాభాగ్యం అని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ శారీరక వ్యాయామం తదితర జాగ్రత్తలు తీసుకోవాలని అయ్యావారిపల్లి గ్రామం సర్పంచ్ గోటిక గోపాల్ రెడ్డి సూచించారు. ఫరూక్ నగర్ మండలం అయ్యావారిపల్లి గ్రామ సర్పంచ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు.ఏబీవీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆరోగ్య శిబిరాన్ని సర్పంచ్ గోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ ఉచితంగా బిపి మరియు షుగర్ చెక్ చేయడమైనది.ఏబీవీ హాస్పిటల్ వైద్య బృందంచే (డా. ఆనంద్ కుమార్, మునీర్,అలేఖ్య) అందరికీ వైద్య సేవలు అందించడం జరిగింది. ఉచితంగా మందులు పంపిణీ చేయడం అయినది. అదేవిధంగా ఆసుపత్రికి సంబంధించి ప్రజలకు వైద్యానికి సంబంధించి గ్రామస్తులందరికీ ఉచితంగా హెల్త్ కార్డు ద్వారా ఏబీవీ హాస్పిటల్ లో తక్కువ ఖర్చుతో అన్ని వైద్య సేవలు అందించే విధంగా అందరికీ హెల్త్ కార్డు పంపిణీ చేయడం జరిగింది.

# గ్రామ స్థాయి నుండి స్టేట్ లెవల్లో కి

**ఇంగ్లీష్ బోధనలో స్టేట్ లెవెల్ కాంపిటేషన్ కు తోరేం జోష్ణవి,ఉయిక అక్షర ఎంపిక**



**ప్రజావినికిడి,(వాజేడు):జనవరి10,**పెద్దగొల్లగూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల నుండి జనవరి 9న ములుగులో ఈఎల్ టిఏ వారు నిర్వహించిన ఇంగ్లీష్ బోధన విభాగంలో రాష్ట్ర స్థాయికి మూడు సార్లు ఎంపికైన సీనియర్ విభాగంలో తోర్రెం జోష్ణవి,జూనియర్ విభాగంలో ఉయిక అక్షర,జనవరి 24 న హైదరాబాద్ లో నిర్వహించే స్టేట్ లెవెల్ కాంపిటేషన్ ఎంపిక అయ్యారు.ఇంగ్లీష్ గైడ్ ఉపాధ్యాయులు పి బుచ్చయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇర్ప కేశవరావు,స్టాఫ్ మెంబర్స్ పెండకట్ల బుచ్చిబాబు,తోలెం క్రిష్ణయ్య,పాయం తిరుపతమ్మ, పూనెం రోజారాణి,అట్టం రామారావు,కోడె భారతి,యాలం ఉమాదేవి గుండ్ల రాజు,సోడె రాంబాబు పాల్గొని విధ్యార్ధినులను అభినందించారు.

# ముత్యాల ముగ్గులతో, భోగిమంటలతో,కనుమ కోలాహలంతో,

# చిన్నారుల సంక్రాంతి సంబరాలు

**వీఐపీ పబ్లిక్ స్కూల్ ఇప్పలపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు**

**అన్నదాత సుఖీభవ రైతు బాగుంటే దేశం బాగుంటుంది.. -కేశంపేట్ మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని కేశంపేట మండలం ఇప్పలపల్లి గ్రామంలో విఐపి పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి వైభోగాన్ని కళ్ళకు కట్టినట్టుగా చూపించిన చిన్నారులందరికీ, స్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకి, స్కూల్ ప్రిన్సిపల్ వెంకటకృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేశారు. ముత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొన్న తల్లులలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అన్నదాత రైతు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటకృష్ణ,ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు, తల్లిదండ్రులు,అతిథులు పాల్గొన్నారు.

# అజయ్ 41 మిర్చి తోట అద్భుతం







**ప్రజావినికిడి,(వాజేడు)జనవరి 10,**మండల కేంద్రం చంద్రుపట్ల గ్రామానికి చెందిన కుమ్మరి సత్తిబాబు కారికేయ సిడ్స్ వారి అజయ్ 41 మిరప విత్తనం నాటారు.మిరప తోట ఎదుగుదలతో పాటు కాయలు,పూతలతో చాలా అద్భుతంగా ఉండటంతో,శనివారం మిరప తోటను చూడడానికి సుమారు 200 మందికి పైగా రైతులు వచ్చి తోటను వీక్షించారు.పండించిన రైతు మాట్లాడుతూ,చాలా అద్భుతమైన ఎదుగుదలతో పాటు కాపు,పూత,కాయ సైజు పెద్దగా వచ్చిందని,రైతులు అందరూ అజయ్ 41 మిరప విత్తనం నాటడం వల్ల మంచి దిగుబడి వస్తుందని అన్నారు.అజయ్ 41 మిరప తోటను పండించిన రైతులను కంపెనీవారు సాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కంపెనీ సేల్స్ ఆఫీసర్ శ్రీను గౌడ్, డిస్ట్రిబ్యూటర్,రైతులు పాల్గొన్నారు.

# జర్నలిజానికి వన్నెతెచ్చే జర్నలిస్టులకు అండగా ఉంటాం

**గతంలో కంటే ఎక్కువగానే అక్రిడిటేషన్ల మంజూరు -ఏకార్డుకైనా అన్ని ప్రయోజనాలు వర్తిస్తాయి**

**జర్నలిస్టు సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం -జీవో 252లో మార్పులు చేర్పులు చేస్తాం**

**జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తాం**

**14 జర్నలిస్టు సంఘాలతో సమావేశం నిర్వహించిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





ప్రజావినికిడి,(హైదరాబాద్): జర్నలిజం గౌరవాన్ని నిలబెట్టి ఆ వృత్తికి వన్నెతెచ్చే జర్నలిస్టులందరికీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్నివిధాలా అండదండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఏ ఒక్కరి గౌరవాన్ని తగ్గించాలని గాని, చిన్నబుచ్చాలనిగాని తమ ప్రభుత్వ ఉద్దేశ్యం కాదని స్పష్టం చేశారు.

జీవో 252 పై శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో 14 జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమావేశంలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు విలువైన సూచనలు,సలహాలు ఇచ్చారని వారు ప్రస్తావించిన అంశాలను విజ్ఞప్తులను పరిశీలించి సానుకూలమైన నిర్ణయం తీసుకుంటామని జీవో 252లో మార్పులు చేర్పులు చేస్తామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డులు తగ్గుతాయని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. గతంలో ఉన్న సుమారు 23వేల అక్రిడిటేషన్ కార్డుల సంఖ్య కంటే ఈ సారి ఇచ్చే కార్డుల సంఖ్య ఎక్కువ ఉంటుందని వెల్లడించారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటివరుసలో ఉందని అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలనే సదుద్దేశంతో శాస్త్రీయ పద్దతిలో అధ్యయనం చేయడం జరిగిందని పలుమార్లు సమావేశాలు నిర్వహించామని అంతేగాక దేశ వ్యాప్తంగా ఉన్ననియమ నిబంధనలను పరిశీలించడం జరిగిందని ఫలితంగా కొత్త కార్డుల మంజూరులో కొంత జాప్యం జరిగిందని అన్నారు.మీడియా కార్డుకు, అక్రిడిటేషన్ కార్డుకు ఎలాంటి వ్యత్యాసం లేదని అక్రిడిటేషన్ కార్డుదారులకు ప్రభుత్వ పరంగా అందే ప్రతి ప్రయోజనం మీడియా కార్డుదారులకు కూడా అందుతాయని ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదని మరోమారు స్పష్టం చేశారు. తాము అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో ఎటువంటి భేషజాలకు పోవడం లేదని కానీ ఈ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు గాను ప్రభుత్వ పరంగా సర్క్యులేషన్,ఇతర సంబంధిత వివరాలను ఖచ్చితంగా సేకరిస్తామని,ఛార్టెడ్ అకౌంటెంట్ సర్టిఫికేట్ల పరిశీలన కూడా చేస్తామని దీనివలన అసలైన పత్రికలు, పాత్రికేయలకు న్యాయం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలో మండలానికో విలేకరి ప్రాతిపదికన గాక జనాభా వారీగా అక్రిడిటేషన్‌లు మంజూరు చేస్తే ఎలా ఉంటుందన్న విషయంలో కూడా ఆలోచిస్తామని,దీనిపై పాత్రికేయ సంఘాలు స్పందించాలని అన్నారు.అక్రిడిటేషన్ కమిటీలలో ఉర్దూ జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామని క్రీడా,సాంస్కృతిక, క్రైమ్,కేబుల్ టీవీ తదితర విభాగాల పాత్రికేయులకు అక్రిడిటేషన్ సౌకర్యం తప్పక ఉంటుందని స్పష్టం చేశారు.మహిళా జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు అక్రిడిటేషన్ కార్డుల జారీలో ప్రత్యేక కోటా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. దేశంలోని తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే డిజిటల్ మీడియా కార్డులు మంజూరు చేశామని తెలియజేశారు. సమావేశంలో పలువురు పాత్రికేయ సంఘాల ప్రతినిధులు ఇండ్ల స్థలాలు,పెన్షన్, బస్‌పాసులు, పాత్రికేయులకు బీమా తదితర అంశాలను ప్రస్తావించగా మంత్రి పొంగులేటి సావధానంగా వారికి సమాధానమిచ్చారు.

**జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తాం**

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల అంశంపై కొంతమంది ప్రతినిధులు అడిగిన ప్రశ్నలపై మంత్రి స్పందిస్తూ..తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల అంశాన్ని పరిష్కరించి జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీకి భూమిని అప్పగించడం జరిగిందన్నారు.ఆ తర్వాత సుప్రీంకోర్టు ఈ అంశాన్ని కొట్టివేయడంతో సమస్య మొదటికి వచ్చిందని అయినా కూడా ఇండ్ల స్థలాల విషయంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ, సానుకూలంగా ఉంటుందని అన్నారు.ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు ఎటువంటి కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తామని తెలిపారు.సమావేశంలో తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి,ఐ&పిఆర్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక,సీపీఆర్‌వో జి.మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైనా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కేశంపేట మండల కేంద్రంలో లబ్ధిదారులకు చెక్కులు అందచేత**

**లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన కేశంపేట మండల నాయకులు**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కేశంపేట మండలంలోని పాపిరెడ్డి కూడా గ్రామానికి చెందిన భయగారి రామస్వామి,తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన కొవ్వూరు అరుణ,ఇప్పలపల్లి గ్రామానికి చెందిన గోస్కి స్ఫూర్తి, సంతాపూర్ గ్రామానికి చెందిన నాగుల కళమ్మ,తెల్లపలుగు తాండ గ్రామానికి చెందిన కేతావత్ దీప్లా,రాగ్యతండ గ్రామానికి చెందిన అంగోత్ అఖిల్ తదితరులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైనా సీఎంఆర్ఎఫ్ చెక్కులను కేశంపేట మండలం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ స్సర్పంచ్ లు తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు,కాకునూర్ మాజీ యారం శేఖర్ రెడ్డి,లింగం దాన సర్పంచ్ నాగిల వెంకటేష్,ఇప్పలపల్లి సర్పంచ్ మంద మంజుల జగయ్య,మాజీ ఎంపీటీసీ రాంచందర్ నాయక్,పోల్కొని గుట్ట తండా సర్పంచ్ భాస్కర్ నాయక్,ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ తోట ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ నాగిళ్ళ యాదయ్య,మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్,తొమిది రేకుల మాజీ ఉపసర్పంచ్ రాం రెడ్డి,పాపిరెడ్డి గూడా ఉపసర్పంచ్ తాంద్ర జ్యోతి నరేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ తాంద్ర జ్యోతి నరేందర్ రెడ్డి వార్డుమెంబర్స్ జ్యోతి నరేందర్ జి అబ్బీ శ్రీనివాస్ మోహన్ రెడ్డి కృష్ణ రెడ్డి,పల్లటి కృష్ణయ్య,బద్రు నాయక్,గూడా శేఖర్ గుండు రామక్రిష్ణ సిలివెరీ రవి,గొల్ల ఆంజనేయులు రవి,రాజు,వీరేష్ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తొమ్మిరేకుల బిఆర్ ఎస్ పార్టీ ప్రసిడెంట్ గోస్కె నర్సింలు రామ్ రెడ్డి, సంతాపూర్ పార్టీ ప్రసిడెంట్ నరేందర్ రెడ్డి,వార్డ్ మెంబర్ సాజిద్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఆయా గ్రామస్తులు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

# బోల్తా కొడుతున్న రేవంత్ సర్కార్

**కాంగ్రెస్ పార్టీని అణగదొక్కిన జర్నలిస్ట్ సంఘాలకే రెడ్ కార్పెట్**

**తెలంగాణలో జర్నలిస్టు సంఘాలు చాలా ఉన్న పిలిచింది మూడు సంఘాలు ఎందుకో.?**

**గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ సంఘాలని నమ్ముకొని ప్రభుత్వాన్ని కోల్పోయింది, తాజాగా రేవంత్ సర్కార్ అదే దారిలో**

**మీ ఎవరికీ బానిసలం కాదు.గులాంగిరీ చేయమని చెపుతున్న తెలంగాణా రాష్ట్ర జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (టి.ఎస్.జేపీసీ)**

**అన్ని సంఘాలని పిలవాలన్న అవగాహనాలేని ఐ & పి.ఆర్**

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
గత ప్రభుత్వంలో అక్కడేషన్ కార్డు జారీలో భారీగా అవకతవకలు జరగడానికి అప్పటి ప్రభుత్వానికి ('సంకలు నాకారు అంటే బాగుండదు' అని) ఊడిగం చేసిన జర్నలిస్టు సంఘాలే అన్న విషయం అందరికీ తెలుసు.అధికారం ఎక్కడుంటే అక్కడనే ఆ సంఘాలు తొత్తులుగా వ్యవహరిస్తూ వాళ్ళ స్వలాభం కోసం పాటుపడడం గత 3 దశాబ్దాలుగా సర్వసాధారణంగా జరుగుతున్న ప్రక్రియ. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అక్రిడేషన్ కార్డుల వ్యవహారం నడుస్తున్న సమయంలో ప్రభుత్వం జేఏసీగా ఉన్న అన్ని సంఘాలను పిలవకుండా కేవలం మూడు సంఘాలను పిలిచి మాట్లాడడంపై జర్నలిస్టు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఈ సంఘాలని ఏ ప్రతిపాదికన సమాచార శాఖ పిలిచిందో వాళ్లకే తెలియాలి. ప్రభుత్వానికి తొత్తుగా ఉన్నందుకు పిలిచారా.? లేక గత ప్రభుత్వాన్ని మోసం చేసినందుకు పిలిచారా.? సభ్యులు ఎక్కువగా ఉన్నారని పిలిచారా.? లేక 'ఊసరవెల్లి'లా రంగులు మార్చే యూనియన్లు ఉన్నాయని పిలిచారా.? మరి సమాచార శాఖకి తెలియాలి. గత కెసిఆర్ ప్రభుత్వ వ్యతిరేకాలను ఎండగట్టి జైలు పాలైన అనేకమంది జర్నలిస్టులను యూనియన్లను పక్కన పెట్టేసి 'అప్పుడు జోల పాట పాడిన యూనియన్ల'ను రేవంత్ సర్కార్ దగ్గర తీయడం ఏమిటో.? అని తెలంగాణ



రాష్ట్ర జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ కన్వినర్లు బైస సంగీత,మమత అన్నారు.

### నియంతను ఎదిరించి జైళ్ళకు వెళ్ళిన జర్నలిస్టుల పరిస్థితి ఏమిటి.?

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే..గత ప్రభుత్వం హయంలో జైలుకు వెళ్లిన పాత్రికేయులకు ఏదో ఒరుగుతుందని అందరూ భావించారు. అది జరగలేదు సరి కదా నియంత పాలనలో గుడ్డలు ఉతికిన వారికే రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇచ్చారు.తప్పులు సరిదిద్దుకో రేవంత్ రెడ్డి సార్..

### ప్రెస్ అకాడమీ చైర్మన్ పూర్తిగా విఫలం..

ఇదో పెద్ద దౌర్భాగ్యం. ప్రెస్ అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటినుండి నేటి వరకు ఆయన జర్నలిస్టులకు చేసింది పూర్తిగా శూన్యం.మంచి చేయడం దేవుడెరుగు. చెడు చేయడమే ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు.ఆయన పార్టీ పత్రిక కోసం ఎంతకైనా దిగజారుతాడుఅబశ్రీశ్రీ. కొన్ని యూనియన్లనే ఆయన దత్తత తీసుకున్నట్టుగా వాటిని అన్నిటికీ ముందుకు పెట్టడం విడ్డూరంగా మారింది. గత కెసిఆర్ ప్రభుత్వంలో ఆ యూనియన్లను వ్యతిరేకించిన శ్రీనివాస్ రెడ్డి ఈరోజు వాటిని సంకలు పెట్టుకొని తిరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.కనీస జర్నలిస్టు విలువలు కూడా తెలియని ఈయన ఈరోజు ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఉండడం తెలంగాణ జర్నలిస్టుల దౌర్భాగ్యంగానే చెప్పుకోవచ్చు.ఒక్క జీవోని కూడా సక్రమంగా రిలీజ్ చేయించలేని ప్రెస్ అకాడమీ చైర్మన్ ఉండి కూడా ఎలాంటి ఉపయోగం లేదు.ఇక జర్నలిస్టుల సాధకబాధలు కష్టాలు ఆయనకు పట్టే ఆయన సంబంధించిన పత్రికలకు ఎన్ పానెల్ చేసుకోవడం స్వలాభం కోసం యాడ్స్ వేయించుకోవడం తప్ప చిన్న పత్రికల బాగుకోసం ఒక్కరోజు కూడా ఆయన పాటుపడ్డ దాఖలాలు లేవు.ఇలాంటి అనర్హుడిని ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నిలబెట్టిన రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్త సర్పంచ్ లకు సంక్రాంతి కి ముందే పండుగ వైభోగం

**నూతన సర్పంచ్ లకు గ్రామభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం 10 కోట్ల నిధులు మంజురు**

**మీడియా సమావేశం లో ప్రొసీడింగ్స్ విడుదల చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలో కొత్తగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లకు కాంగ్రెస్ ప్రభుత్వం తీపి కబురు అందించింది.షాద్ నగర్ నియోజకవర్గం లోని గ్రామాలను అభివృద్ధి పనులకు గాను మొదటివిడత గా 10 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ సందర్బంగా షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లు గ్రామం లో అభివృద్ధి పనులు చేయడానికి ప్రభుత్వం మొదటి విడత గా 10 కోట్లను మంజురు చేసిందని దీనితో సర్పంచ్ లకు అడ్వాన్స్ గా సంక్రాంతి పండుగ తో పాటు నిధుల విడుదల సందర్బంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు ఉపయోగ పడే పనులు కానివ్వండి అభివృద్ధి పనులు కానివ్వండి ఒక్క కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని అన్నారుమేము చెప్పేదే చేస్తాం,చేసేదే చెపుతాం అని షాద్ నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథం లో ముందుకు తీసుకోపోతామని పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపెడుతాం అని అన్నారు.ఈ సందర్భంగా నిధుల ప్రొసీడింగ్స్ గురించి వివరిస్తూ

చౌదర్ గూడ మండలం లో పద్మారాం నుండి బోయగూడ వరకు దీ రోడ్డు కొరకు 1కోటి 43 లక్షలు, చౌదర్ గూడ నుండి వీరన్న పేట్ వరకు సిడి



పనులకు గాను 10 లక్షలు
ఫరూక్ నగర్ మండలం లోని చించొడ్ గ్రామం నుండి వెంకట్ రెడ్డి పల్లి గ్రామం వరకు బిటి రోడ్డు కొరకు 2 కోట్ల 75 లక్షలు
కేశంపేట మండలం కాకునూర్ నుండి బయన్న గడ్డ వరకు సీడీ పనులకు 12 లక్షలు, జెడ్పి రోడ్డు నుండి అవాజ్ మియా పడ్కాల్ వరకు బిటి రోడ్ కొరకు ఓకే 82 లక్షల 50 వేలు, జెడ్పి రోడ్ నుండి రామలింగేశ్వర స్వామి దేవాలయం వరకు బిటి రోడ్ 66 లక్షలు
కొందుర్గు మండలం గుంజల్పాడ్ నుండి చౌడాపూర్ వరకు బి టి రోడ్డు కొరకు 2 కోట్ల 53 లక్షలు, తాంగెల్ల పల్లి నుండి చించొడ్ వరకు రోడ్డు కు 50 లక్షలు,సోమారం పాడ్ నుండి అయ్యావారిపల్లి వరకు సి డి పనులకు 54 లక్షలు,
కొత్తూరు మండలం లో గూడూరు నుండి పెద్దగుట్ట తండా వరకు సి డి పనులకు గాను 18 లక్షలు



నందిగామ మండలం లో వీర్లపల్లి లో మల్టీ పర్పస్ భవనం కోరుకు 36 లక్షల 50 వేలు మంజురుఅయ్యాయని తెలిపారు.ఈ మీడియా సమావేశం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,పట్టణ అధ్యక్షులు కొంకోళ్ల చెన్నయ్య,బస్వం అప్ప,చలివేంద్రం రాజు,పురుషోత్తం రెడ్డి,కె కె కృష్ణ, ముబారక్ అలీ ఖాన్,అశోక్, ఖదిర్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం

**మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న జనసేన**

హైదరాబాద్,
**జనవరి10ప్రజావినికిడి,**
తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమని జనసేన పార్టీ అధికారికంగా ప్రకటించింది. శనివారం ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి రామ్ ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల




చేయడాన్ని స్వాగతిస్తూ, రాష్ట్రంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలకు నెల రోజుల కంటే తక్కువ సమయం ఉన్నప్పటికీ, తెలంగాణలోని సాధ్యమైనన్ని మున్సిపల్ స్థానాల్లో జనసేన అభ్యర్థులను బరిలోకి దించుతామని పార్టీ స్పష్టం చేసింది. ఇందుకోసం పార్టీ ఇప్పటికే తన కార్యచరణను ప్రారంభించింది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న జనసైనికులు, వీరమహిళలు ఈ ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి తోడ్పడాలని పార్టీ పిలుపునిచ్చింది.ఈ ఎన్నికల ద్వారా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను, ఆయన భావజాలాన్ని తెలంగాణలోని ప్రతి ఇంటికీ చేరవేయడమే ప్రధాన ఉద్దేశ్యమని జనసేన వెల్లడించింది. పవన్ కళ్యాణ్ కి తెలంగాణ ప్రాంతం పట్ల ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని ప్రజలకు వివరించి, రాష్ట్రంలో ఒక సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే ఈ పోటీ వెనుక ఉన్న అసలు లక్ష్యమని పార్టీ తన ప్రకటనలో వివరించింది. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన ఎంట్రీ ఇవ్వడంతో తెలంగాణ పట్టణ ప్రాంతాల్లో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారనున్నాయి.2019 ఎన్నికలలో నేరుగా ఆంధ్రప్రదేశ్ లో పోటీ చేసినా, కేవలం ఒక సీటు మాత్రమే గెలిచింది. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, బీజేపీతో కలిసి కూటమి స్థాపించి, 21 సీట్లకు గాను 21 సీట్లు గెలిచి వందశాతం స్ట్రైక్ రేటు సాధించించి. జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుర్తింపు పొందింది.

# దగ్గుమందుపై నిషేధం




హైదరాబాద్,**జనవరి10ప్రజావినికిడి,** ప్రజలకు తెలంగాణ డ్రగ్ కంట్రోల్ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆల్మంట్- కిడ్ సిరప్ వినియోగాన్ని వెంటనే నిలిపేయాలని ఆదేశించింది. పిల్లలకు అలర్జీ, జ్వరం, ఆస్తమా వంటి సమస్యలకు ఆల్మంట్ - కిడ్ సిరప్‌ను వినియోగిస్తుంటారు. అయితే ఈ సిరప్‌లో విషపూరితమైన ఇథలీన్ గ్లైకాల్ కలుషితమై ఉన్నట్లు గుర్తించారు. కోల్‌కతాలోని సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి వచ్చిన రిపోర్ట్ ఆధారంగా తెలంగాణ డ్రగ్ కంట్రోల్ ఈ మేరకు హెచ్చరికలు జారీ చేసింది.

# రూ.3వేల కోట్ల భూమి హైడ్రా స్వాధీనం

మియాపూర్:**జనవరి: 10 (జర్నలిస్టు జర్నీ న్యూస్)**
ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ఓ వ్యక్తి కుట్ర చేయగా.. స్థానికుల ఫిర్యాదుతో హైడ్రా స్పందించి రూ.3వేల కోట్ల విలువైన 15 ఎకరాల ప్రభుత్వ భూమిని శనివారం స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్ వేసింది. హైడ్రా అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మక్త మహబూబుపేట్ పరిధిలోని సర్వే నెంబర్ 44లోని ప్రభుత్వ భూమిని ఒక వ్యక్తి ప్రయివేట్ సర్వేనెంబర్ 159తో నకిలీ డాక్యుమెంట్ సృష్టించాడు. ఆ పత్రాలతో ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించాడు. దాంతో స్థానికులు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై హైడ్రా అధికారులు



పలుమార్లు విచారణ చేపట్టగా సదరు భూమి ప్రభుత్వ భూమిగా తేలింది.ఈ క్రమంలో భూమిని హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకొని భూమి చుట్టూ ఉన్న గోడను కూల్చివేశారు. అనంతరం ఆ భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేశారు. కాగా, 15 ఎకరాల ఈ భూమి విలువ రూ.3వేల కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ భూమి పరిరక్షణ కోసం హైడ్రా ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా ప్రభుత్వం పేరుతో హైడ్రా అధికారులు ప్రయివేట్ వ్యక్తుల ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని పలువురు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనతో మియాపూర్, బొల్లారం హైవేపై కొద్దిసేపు వాహనాలు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# పాశర్లపూడి నుంచి నేటిదాకా..!

## బ్లో అవుట్.



**జనవరి10ప్రజావినికిడి,**
గోదావరి పరవళ్లు, పచ్చటి ప్రకృతి అందాలతో అలరారే కోనసీమలో చమురు, సహజవాయు నిక్షేపాల అన్వేషణకు కొన్ని దశాబ్దాల క్రితం ఓఎన్‌జిసి అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఆ ప్రాంత ప్రజలు నిప్పుల కొలిమిని గుండెలపై మోస్తున్నారు. పొలాల్లో, ఇళ్లమధ్య, కాళ్ల కింద ఆయిల్, గ్యాస్ పైపులైన్లతో భయం భయంగా బతుకీడుస్తున్నారు. ముప్పై ఏళ్ల క్రితం 1995 జనవరిలో ఎగసిన పాసర్లపూడి బ్లోఅవుట్‌ను అదుపు చేయడానికి 65 రోజులు పట్టింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ బ్లోఅవుట్. ఆరు వేల కుటుంబాలు సహాయ శిబిరాలలో తలదాచుకోవాల్సి వచ్చింది. పంట నష్టం, పర్యావరణ నష్టం అపారం. అంతకుముందు 1993లో కొమరాడలో 28 రోజులు, 1997లో దేవరపల్లిలో రెండు రోజులు, 2020లో ఉప్పూడిలో మూడు రోజులు బ్లోఅవుట్‌లు కొనసాగాయి. ఉప్పూడి విస్ఫోటనానికి కోల్‌కతాకు చెందిన పిఎఫ్‌హెచ్ అనే ప్రైవేటు సంస్థ డ్రిల్లింగ్ కారణమని తేల్చారు. 2014 జూన్ 27న మామిడికుదురు మండలం నగరంలో గెయిల్‌కు చెందిన మెయిన్ పైప్‌లైన్ నుంచి గ్యాస్ లీకై 22 మంది చనిపోయారు. కాలం చెల్లిన పైప్‌లైన్లు, పరికరాలు, నిర్వహణాలోపం, ప్రైవేటు దోపిడీ వలన తరచు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి పడటం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు చేపట్టడం ఉత్తమం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, ఓఎన్‌జిసి, ఇత్యాది వ్యవస్థలు ఆ పని చేసి ప్రజలకు ప్రమాదాల భయాల నుంచి విముక్తి కల్పించాలి. 1995లో చెలరేగిన పాశర్లపూడి బ్లో అవుట్ మరిచిపోలేని చేదు జ్ఞాపకంగా నిలిచి పోయింది. దాని గురించి ఇప్పుడు ప్రస్తావనకు వచ్చినా కోనసీమ వాసులు ఉలిక్కిపడుతుంటారు. ఈ ఘటన జరిగి 26ఏళ్లు పూర్తయ్యాయి. ఈ తరానికి ఆనాటి ఘటన తెలియకపోవచ్చు. సాంకేతికత పెద్దగా అందుబాటులో లేని ఆ సమయంలో దానిని ఆర్పేందుకు నానా యాతన పడ్డారు. ఇప్పుడు మరో మ్లో ఔట్ కడా ఆర్పడానికి వారమైనా చల్లారలేదు. అది1995 సంవత్సరం.. జనవరి నెల.. 8 తారీఖు. ఆకుపచ్చటి దుప్పటి పరుచుకున్నట్లు కనిపించే తూర్పుగోదావరి జిల్లా కోనసీమలోని మామిడికుదురు మండలం పాశర్లపూడి గ్రామం అది. ప్రజలంతా ఉదయాన్నే నిద్రలేచి ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఉన్నారు. అంతే ఒక్కసారిగా సంభవించిన భారీ శబ్దంతో అందరూ ఉలిక్కిపడ్డారు. ఆ శబ్దం ఏంటా అనే తేరుకునేలోగానే ఆకాశాన్ని తాకుతున్నట్లుగా ఓ మంట పైకెగసింది. వెంటనే సైరన్ మోగడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోయారు. చమురు అన్వేషణలో భాగంగా పాశర్లపూడి 19సెక్టార్ వద్ద ఓఎన్‌జీసీ సంస్థ జరుపుతున్న డ్రిల్లింగ్ పనుల్లో జరిగిన పొరపాటు వల్ల గ్యాస్ బయటికి లీకై మంటలు అంటుకున్నాయి. అంత మంట తాకిడికి సమీపంలోని కొబ్బరిచెట్లన్నీ క్షణాల్లోనే మాడి మసైపోయాయి. అప్పటివరకు చిన్న గ్యాస్ లీకులే చూసిన కోనసీమ ప్రజలు ఈ భయానక దృశ్యాన్ని చూసి అల్లాడిపోయారు. బ్లో అవుట్ నుంచి వచ్చే వేడి వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెట్లన్నీ క్రమంగా చనిపోయి మోడులుగా మిగిలాయి. రాత్రివేళ్లలో కొన్ని కిలోమీటర్ల వరకు పరిధి వరకు ఈ మంట కనిపించేది. ఈ బ్లో అవుట్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్లో అవుట్‌గా రికార్డులకెక్కింది. ఆనాడు దేశంలోనే ఎందరో నిపుణులు బ్లో అవుట్‌ను ఆర్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఎన్నో ప్రయత్నాల తర్వాత విదేశాలకు చెందిన కొందరు నిపుణులు సహకారంతో 65 రోజుల తర్వాత బ్లో అవుట్‌ను ఆర్పగలిగారు. జనవరి 8న సంభవించిన ఈ బ్లో అవుట్ మార్చి 15న అదుపులోకి రావడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ దృశ్యాన్ని చూసేందుకు గోదావరి జిల్లా వాసులతో పాటు ఇతర జిల్లాలు, వేరే రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు తండోపతండాలు తరలివచ్చేశారు. దీంతో రెండు నెలల పాటు పాశర్లపూడి పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతూనే ఉంది.

తాజాగా కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇసుమండలో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ బావిలో సోమవారం సంభవించిన బ్లోఅవుట్ కోనసీమ వాసులతోపాటు యావత్ రాష్ట్రాన్ని కలవరపాటుకు గురి చేసింది. ప్రాణనష్టం లేకపోవడం పెద్ద ఊరట అయినా ఆర్పడం మా÷-తరం సవాల్‌గా మారింది. బ్లోఅవుట్ ఉధృతి తగ్గినప్పటికీ మూడు రోజులైనా



కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తుంది. మంటలను అరికట్టేందుకు చర్యలు చేపట్టిన ఓఎన్‌జిసి అధికారులు, పూర్తిగా అదుపుకావడానికి మరికొన్ని రోజులు పడుతుందని చెబుతున్నారు. సాంకేతికత అందుబాటులోకి వచ్చినా ఇది మాత్రం అందకుండా పోతోంది. గ్యాస్, క్రూడ్ ఆయిల్ 30 మీటర్ల ఎత్తుకు ఉబికొచ్చి భారీ పేలుడు సంభవించి మంటలు వ్యాపించాయి. ప్రస్తుతం 10-15 మీటర్ల ఎత్తు వరకు మంటలు ఎగసిపడుతున్నాయి. అందువల్ల పూర్తిగా పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు కోనసీమ వాసుల కంటిపై నిద్ర ఉండదు. బ్లోఅవుట్ భయానికి మూడు గ్రామాల ప్రజలు బతుకుజీవుడా అని సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. విస్ఫోటనం ధాటికి వందలాది కొబ్బరి చెట్లు, వరి నారుమళ్లు, ఇతర పంటలకు భారీ నష్టం వాటిల్లింది. బాధితులకు సముచిత స్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలి. ఓఎన్‌జిసి 2,600 మీటర్ల లోతు వరకు ఆయిల్, గ్యాస్ నిక్షేపాలను వెలికి తీస్తుంది. తాజాగా ప్రమాదం జరిగిన మోరీ బావి-5ను ఓఎన్‌జిసి 1993లో డ్రిల్లింగ్ చేసింది. ఈ బావిలో పీడనం అధికంగా ఉండటం వలన మరింత లోతుకు తవ్వకాలు ప్రమాదకరమని భావించి నిలిపేసింది. తిరిగి 2024లో ప్రెజర్ తక్కువుందని చెప్పి గుజరాత్‌కు చెందిన డీప్ అనే ప్రైవేటు సంస్థకు డ్రిల్లింగ్ నిమిత్తం ఓఎన్‌జిసి కాంట్రాక్టుకు ఇచ్చింది. విస్ఫోటనం జరిగిన రోజున 2,600 మీటర్ల లోతులో ఒక లేయర్‌లో ఎక్స్‌ప్లరేషన్‌కు ప్రయత్నించారు. ప్రజల మాన ప్రాణాలు కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సైతం ప్రమాదానికి అసలు కారణాలపై ఇప్పటి వరకు తెలుసుకోలేక పోయారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిగితేనే నిజాలు బయట పడతాయి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా నివారించడానికి ఆస్కారం ఉంటుంది.

# సంక్రాంతి అంటే కోడిపందాలదే జోరు

**జోరుగా ఏర్పాట్లు చేస్తున్న పందెం రాయుళ్లు -అడ్డుకుఇన తీరుతామంటున్న పోలీసులు**



అమలాపురం**జనవరి10ప్రజావినికిడి,**
సంక్రాంతి అనగానే కోనసీమలో సందడి మామూలుగా ఉండదు. కోడిపందాలకు పెట్టింది పేరు. ఎన్ని ఆంక్షలు ఉన్నా ఏటా ఇవి సాగుతూనే ఉంటాయి. పందేలు నిర్వహిస్తే ఉక్కుపాదంతో అణచివేస్తామంటూ షరా మామూలుగానే హెచ్చరికలు చేస్తున్నారు. అయితే పోలీసుల ఆదేశాలను నిర్వాహకులు బేఖాతరు చేస్తున్నారు. పందేలతో పాటు గుండాటల నిర్వహణకు భారీ స్థాయిలో వేలం పాటలు నిర్వహిస్తున్నారు. బరుల వద్ద లక్షల్లో గుండాటలు నిర్వహించుకునేందుకు వేలం పాటలు జరుగుతున్నాయి. వీటితో పాటు అనధికారికంగా మద్యం షాపులు కూడా నిర్వహించేలా నిర్వాహకులతో మద్యం వ్యాపారులు ఒప్పందాలు కూడా కుదుర్చుకుంటున్నట్టు సమాచారం. కోడిపందేల నియంత్రణ కోసం అధికారులతో కమిటీలు నిర్వహించి.. జీవ హింస లేకుండా చర్యలు తీసుకోవాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలు కోనసీమ జిల్లాలో ఈసారి కూడా బేఖాతరు చేయనున్నా రు. మొత్తం మీద సంక్రాంతి సంబరాలకు పందేలు, గుండాటలకు ఏర్పాట్లు చేసేస్తున్నారు. సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ముసుగులో సంక్రాంతి పర్వదినాల సమయంలో మూడు రోజుల పాటు జూద క్రీడల నిర్వహణకు సర్వం సిద్ధమవు
తోంది. కోడి పందేలు నిర్వహించేందుకు పందెపు రాయుళ్లు 'సై' అంటుంటే పోలీసు అధికారులు మాత్రం 'అడ్డుకుంటామని అంటున్నారు. అయినా షరా మామూలుగానే కోడి పందేలు, గుండాటలు, పేకాట పోటీల వంటివి నిర్వహించడానికి బహిరంగంగానే ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో 50కు పైగా బరుల్లో జూద క్రీడలు నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలో ఐ.పోలవరం మండలం మురమళ్లలో వీరేశ్వరస్వామి ఆలయానికి కూతవేటు దూరంలో ఏర్పాటు చేస్తున్న పందెం బరి ఈసారి వీఐపీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. సర్వ హంగులతో ఇక్కడ ఏర్పాట్లు సిద్ధమవు తున్నాయి. ఇప్పటికే ప్రత్యేక గ్యాలరీలు, వీఐపీల కోసం భారీ షెడ్లు ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు బిజీబిజీగా ఉన్నారు.
అదేవిధంగా కాట్రేనికోన మండలం చెయ్యేరులో భారీ స్థాయిలో పందేలు నిర్వహించనున్నారు. ముమ్మిడివరం మండలం రాజుపాలెంలో ఏటా మాదిరిగానే ఈసారి భారీ స్థాయిలోనే కోడి పందేలు నిర్వహించనున్నారు. ఇక్కడ పందేల ముసుగులో నిర్వహించే గుండాట నిర్వహించేందుకు గాను రూ.5.50 లక్షలు గ్రామాభివృద్ధికి కేటాయించే విధంగా ఒప్పందాలు జరిగాయి. అంతేకాకుండా అల్లవరం, మలికిపురం, సఖినేటిపల్లి, రావులపాలెం, పి. గన్నవరం, రాజోలు, కొత్తపేట, ఐ.పోలవరం, ఆయినవిల్లి, అంబాజీపేట మండలాలతో సహా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రాంతాల్లో పందేల నిర్వహణ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా ఆదేశాలతో పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవంటూ ఆయా మండలాలకు చెందిన పోలీసు అధికారులు బరులు జరిగే ప్రాంతాల వద్ద ఫ్లెక్సీలు పెట్టి ఫొటోలు దిగే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

# చంద్రబాబు అపరభగీరథుడు


**బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



అనంతపురం,**జనవరి10ప్రజావినికిడి,**
సీఎం చంద్రబాబు అపరభగీరథుడని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితఅన్నారు. రాయలసీమకు నీటిని శాశ్వతంగా తరలించే ఏర్పాట్లు సాగుతున్నాయని అన్నారు. అయితే జగన్ అతిపెద్ద దొంగ అని మండిపడ్డారు. పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ అన్ని వ్యవస్థలను నాశనం చేసి, వేలకోట్లు దోచుకున్న అతిపెద్ద దొంగ అని విమర్శించారు. రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ఆయన, దయ్యాలు వేదాలు వల్లించినట్లు కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని అన్నారు. తాడేపల్లిలో ఇంటిని నిర్మించుకుని అమరావతే రాజధాని అని అక్కడి ప్రజలను నమ్మించారని, అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. ఐదేళ్లపాటు రాజధాని లేకుండా పాలించిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. ప్రజాధనాన్ని దోచుకోవడానికి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పేరుతో జగన్ పెద్ద కుట్రకు తెరలేపారని అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను కాంట్రాక్టు సంస్థకు అప్పగించారని, రూ.900 కోట్లు ఖర్చుచేశారని అన్నారు. ఎత్తిపోతల పథకం పేరుతో రూ.2,745 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు.అక్రమార్జన కోసం రాయలసీమకు, రాష్ట్ర ప్రజలకు జగన్ తీరని ద్రోహం చేశారని అన్నారు. రాయలసీమపై జగన్‌కు నిజమైన ప్రేమ ఉంటే 18 నెలల నుంచి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఇన్నాళ్లు ఎందుకు గుర్తురాలేదని ప్రశ్నించారు. రాజకీయ ఉనికి కోసం తెలంగాణ రాజకీయ పార్టీలు సీఎం చంద్రబాబు పేరును వాడుకుంటున్నాయని, జగన్ తప్పుడు ఆరోపణలతో విషం కక్కుతున్నారని మంత్రి మండిపడ్డారు. రాయలసీమకు తాగు, సాగునీరు అందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనని అన్నారు. ఎన్ని బెదిరింపులకు పాల్పడినా అమరావతిని నిర్మించి తీరుతామని అన్నారు.

# గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం తప్పదు


**మరోమారు ట్రంప్ హెచ్చరిక**



వాషింగ్టన్,**జనవరి10ప్రజావినికిడి,**అక్కడి ప్రజలకు నచ్చినా నచ్చకపోయినా.. గ్రీన్‌లాండ్‌ను ఎట్టిపరిస్థితుల్లో స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా ఏ మాత్రం వెనకడుగు వేసినా ఆ ప్రాంతాన్ని రష్యా లేదా చైనా స్వాధీనం చేసుకుంటాయని ఆరోపించారు. రష్యా, చైనా అమెరికాకు పొరుగుదేశాల్లాగా ఉండటం తనకేమాత్రం ఇష్టం లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు.చర్చల ద్వారా గ్రీన్‌లాండ్‌ను పొందాలని అనుకున్నాం. కానీ అది సాధ్యం కాలేదు. కాబట్టే కఠిన మార్గాలను అనుసరించాల్సి వస్తోంది. గ్రీన్‌లాండ్ చుట్టూ ఉన్న జలాల్లో ఇప్పటికే చైనా, రష్యా తమ నౌకలను మోహరించి ఉన్నాయి. అమెరికా గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోకపోతే ఆ పనిని చైనా, రష్యాలు చేస్తాయి. అందువల్లే గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడానికి కఠిన మార్గాలను ఎంచుకోవడానికైనా మేం సిద్ధంగా ఉన్నాం. అమెరికాకు గ్రీన్‌లాండ్ వ్యూహాత్మకంగా, రక్షణపరంగా కీలకమైంది. ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి దానిపై నియంత్రణ అవసరం. దీనిపై మరింత లోతుగా చర్చలు జరపడానికి గ్రీన్‌లాండ్, డెన్మార్క్ నేతలతో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భేటి అవుతారు' అని ట్రంప్ వైట్‌హౌస్‌లో మీడియా ముందు వ్యాఖ్యానించారు.

# నటుడు విజయ్‌కు సీబీఐ సమన్లు.. ప్రచార వాహనం సీజ్

**జనవరి10ప్రజావినికిడి,**
తమిళ సినీ నటుడు, రాజకీయ నేత విజయ్ చుట్టూ కరూర్ తొక్కిసలాట కేసులో ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఈ నెలఅబశ్రీశ్రీ 12న ఢిల్లీలోని తమ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) ఆయనకు సమన్లు జారీ చేసింది. గతేడాది జరిగిన ఈ దుర్ఘటనలో 41 మంది మృతి చెందిన నేపథ్యంలో సీబీఐ దర్యాప్తును వేగవంతం చేసింది.ఈ కేసులో భాగంగా విజయ్ ఎన్నికల ప్రచారానికి ఉపయోగించిన బస్సును కూడా సీబీఐ అధికారులు తాజాగా స్వాధీనం చేసుకున్నారు. సభ జరిగిన రోజు వాహనం ప్రయాణ వివరాలు, అనుమతులు, సమయపాలన వంటి అంశాలను నిర్ధారించుకునేందుకు



వాహనాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బస్సు డ్రైవర్‌ను కూడా ప్రశ్నించి వివరాలు సేకరిస్తున్నారు.
గతేడాది సెప్టెంబర్ 27న కరూర్‌లో విజయ్ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) నిర్వహించిన బహిరంగ సభలో అపశ్రుతి చోటుచేసుకుంది. భారీగా జనం తరలిరావడం, జన నియంత్రణ ఏర్పాట్లలో వైఫల్యం కారణంగా తీవ్ర తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. నిష్పక్షపాత విచారణ కోసం ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి బదిలీ చేసింది.అప్పటి నుంచి దర్యాప్తు ముమ్మరం చేసిన సీబీఐ, నవంబర్ 25న పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, ఇతర ముఖ్య నేతలను విచారించింది. డిసెంబర్ 4న కరూర్ జిల్లా కలెక్టర్ తంగవేలంను కూడా రెండు గంటల పాటు ప్రశ్నించి, సభకు ఇచ్చిన అనుమతులపై ఆరా తీసింది. ఇప్పుడు నేరుగా విజయ్‌ను విచారించడం ద్వారా సభ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై కీలక సమాచారం రాబట్టి, బాధ్యులను గుర్తించాలని సీబీఐ భావిస్తోంది.



# కీలక రికార్డ్స్‌పై హిట్‌మ్యాన్ కన్ను

2025 ఏడాదిని ఘనంగా ముగించిన టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ కొత్త సంవత్సరంలో బరిలో దిగేందుకు రెడీ అయ్యాడు. మరో రెండు రోజుల్లో ప్రారంభం కానున్న న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లో హిట్‌మ్యాన్ ఆడనున్నాడు. జనవరి 11న వడోదర వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మ తాజాగా వడోదరకు చేరుకున్నాడు. అయితే కొత్త ఏడాదిలో హిట్‌మ్యాన్ పలు రికార్డులు అందుకునే ఛాన్స్ ఉంది. అందులో ఒకట్రెండు ఘనతలు ఈ సిరీస్‌లోనే సాధించే అవకాశం ఉంది. రోహిత్ శర్మ ఇప్పటిదాకా 279 వన్డే మ్యాచ్‌ల్లో 49.21 సగటుతో 11516 పరుగులు చేశాడు. మరో 484 రన్స్ చేస్తే వన్డేల్లో 12వేల పరుగుల క్లబ్‌లో చేరతాడు. దీంతో ఈ మైలురాయి అందుకున్న భారత మూడో క్రికెటర్‌గా రోహిత్ అరుదైన ఘనత ఖాతాలో వేసుకుంటాడు. భారత్ నుంచి ఇప్పటిదాకా దిగ్గజం సచిన్ తెండుల్కర్, విరాట్ కోహ్లీ ఇద్దరే వన్డేల్లో ఈ మార్క్ అందుకున్నారు. ఓవరాల్‌గా ఏడో బ్యాటర్‌గా నిలుస్తాడు.అలాగే మరో 224 పరుగులు చేస్తే, పాకిస్థాన్ మాజీ క్రికెటర్ ఇంజమామ్ ఉల్ హక్ (11739 పరుగులు)ను అధిగమిస్తాడు. ఇంకో 63 పరుగులు చేస్తే సౌతాఫ్రికా దిగ్గజం జాక్ కలీస్ (11579 పరుగులు) ను దాటేస్తాడు. ఈ ఇద్దరినీ ఇదే సిరీస్‌లో దాటేసే అవకాశం ఉంది.ఇంటర్నేషనల్ వన్డే కెరీర్‌లో హిట్‌మ్యాన్ ఇప్పటిదాకా 96సార్లు 50+ స్కోర్లు నమోదు చేశాడు. ఇందులో 33 సెంచరీలు, 61 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే మరో ఆరు 50+ స్కోర్లు నమోదు చేస్తే, వన్డే కెరీర్‌లో 100సార్లు 50+ స్కోర్లు చేసిన బ్యాటర్‌గా అరుదైన రికార్డు సాధిస్తాడు.వన్డే కెరీర్‌లో రోహిత్ శర్మ ఇప్పటిదాకా 355 సిక్స్‌లు బాదాడు. ప్రస్తుతం వన్డేల్లో అత్యధిక సిక్స్‌లు బాదిన బ్యాటర్‌గా రోహిత్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.





# నిఖత్, హుస్సాం పసిడి పంచ్

జాతీయ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌పలో తెలుగు బాక్సర్లు నిఖత్ జరీన్, మహ్మద్ హుస్సాముద్దీన్ స్వర్ణ పతకాలు కొల్లగొట్టారు. శనివారం జరిగిన మహిళల 51 కిలోల విభాగం ఫైనల్లో నిఖత్ 5-0తో ప్రపంచ మాజీ చాంపియన్ నీతు గంగాస్ (హరియాణా)పై గెలిచింది. నిఖత్‌కు ఇది మూడో జాతీయ టైటిల్. పురుషుల 60 కిలోల టైటిల్‌పోరులో 31 ఏళ్ల హుస్సాం 3-2తో డిఫెండింగ్ చాంపియన్ సచిన్ శివాచ్ (హరియాణా)ను ఓడించి ఐదోసారి జాతీయ చాంపియన్‌గా నిలిచాడు.



# అనుష్క శర్మ విధ్వంసం..

మహిళా క్రికెట్ ప్రపంచంలో ఒక కొత్త స్టార్ ఉదయించింది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ రెండో మ్యాచ్‌లో యూపీ వారియర్స్‌తో జరిగిన పోరులో గుజరాత్ జెయింట్స్ యువ సంచలనం అనుష్క శర్మ తన బ్యాట్‌తో గర్జించింది. తొలి మ్యాచ్‌లోనే ఏమాత్రం బెదురు లేకుండా ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడిన ఈ 22 ఏళ్ల కుట్టి, స్టేడియాన్ని హోరెత్తించింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న యూపీ వారియర్స్ నిర్ణయం తప్పని నిరూపిస్తూ, గుజరాత్ బ్యాటర్లు పరుగుల వరద పారించారు. ముఖ్యంగా అనుష్క శర్మ ఇన్నింగ్స్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఈ ఆల్‌రౌండర్, మూడో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి గ్రౌండ్ నలుమూలలా షాట్లు ఆడింది. కేవలం 30 బంతుల్లోనే 44 పరుగులు సాధించి డెబ్యూ మ్యాచ్‌ను చిరస్మరణీయం చేసుకుంది. ఇందులో ఏకంగా 7 ఫోర్లు ఉన్నాయి. ఆమె స్ట్రైక్ రేట్ 146.66గా ఉండటం విశేషం. స్టార్ ప్లేయర్ యాష్ గార్డనర్‌తో కలిసి మూడో వికెట్‌కు ఏకంగా 103 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, గుజరాత్ జట్టు స్కోరును 200 దాటించడంలో కీలక పాత్ర పోషించింది. అనుష్క మెరుపు ఇన్నింగ్స్ పుణ్యమా అని గుజరాత్ జెయింట్స్ నిర్ణీత ఓవర్లలో 207 పరుగుల భారీ స్కోరు సాధించింది. మెగా వేలంలో అనుష్క శర్మ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయింట్స్ మధ్య హోరాహోరీ పోరు జరిగింది. చివరికి 45 లక్షల రూపాయలకు గుజరాత్ జెయింట్స్ ఆమెను సొంతం చేసుకుంది.

# ఇండియాలో బంగ్లాదేశ్ ఆడాల్సిందే...

వచ్చే నెలలో ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ 2026కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. అయితే బంగ్లాదేశ్ మాత్రం తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని పట్టుబడుతోంది. ఈ వివాదం వెనుక అసలు కథ ఐపీఎల్ వేలంతో మొదలైంది. కోల్‌కతా నైట్ రైడర్స్ రూ.9.20 కోట్లకు కొనుగోలు చేసిన బంగ్లా ఫాస్ట్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను వదిలేయాలని బీసీసీఐ ఆదేశించింది. పొరుగు దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, మైనారిటీలపై దాడుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు.ముస్తాఫిజుర్‌ను పంపేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బంగ్లాదేశ్, తమ ఆటగాళ్లకు భారత్‌లో రక్షణ ఉండదని ఆరోపిస్తూ ఐసీసీకి రెండు లేఖలు రాసింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకలోని కొలంబోకు మార్చాలని కోరింది. అయితే బెంగళూరులో జరిగిన ఒక సమావేశం తర్వాత బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ అభ్యర్థనలో పస లేదని తేల్చి చెప్పారు. ఐసీసీ కూడా బంగ్లాదేశ్‌కు




స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది. భారత్‌లో భద్రతా పరమైన ముప్పు ఏమీ లేదని, షెడ్యూల్ ప్రకారం కోల్‌కతా, ముంబైలలో ఆడాల్సిందేనని స్పష్టం చేసింది.బంగ్లాదేశ్ జట్టు కోల్‌కతాలో మూడు, ముంబైలో ఒక మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఒకవేళ భద్రత కారణాలు చెబుతూ భారత్‌కు రాకపోతే, ఆ మ్యాచ్ పాయింట్లను ప్రత్యర్థి జట్లకు కేటాయిస్తామని ఐసీసీ హెచ్చరించినట్లు సమాచారం. పాకిస్థాన్ కోసం అమలు చేసిన హైబ్రిడ్ మోడల్ తమకు కూడా వర్తింపజేయాలని బంగ్లాదేశ్ కోరినప్పటికీ, ఐసీసీ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. బీసీసీఐ ఇప్పటికే క్రీడాకారులకు అత్యున్నత స్థాయి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చింది.బంగ్లాదేశ్ క్రీడా శాఖ సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. దేశ గౌరవాన్ని పణంగా పెట్టి భారత్‌లో ఆడబోమని ఆయన ప్రకటించారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ ప్రసారాలను కూడా నిషేధించారు. ఈ పరిణామాలు రెండు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఐసీసీ అధ్యక్షుడు జై షా నేతృత్వంలో ఈ సమస్య ఎలా పరిష్కారం అవుతుందో చూడాలి. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ మొదలుకానుండటంతో, బంగ్లాదేశ్ తన తుది నిర్ణయాన్ని ఈ వారంలోనే ప్రకటించే అవకాశం ఉంది.

# నేటినుండి భారత్ న్యూజిలాండ్ వన్డే సిరీస్



టీ20 ప్రపంచ కప్ ప్రారంభానికి ముందు, భారత క్రికెట్ జట్టు న్యూజిలాండ్‌తో స్వదేశంలో తమ సన్నద్ధతను పరీక్షించుకోనుంది. రెండు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది, ఆ తర్వాత మ్యాచ్‌లు ఉంటాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్లు ఉండటంతో ఈ సిరీస్ ప్రత్యేకంగా మారింది. విజయ్ హజారే ట్రోఫీలో అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించిన తర్వాత, ఈ స్టార్ ఆటగాళ్లు అంతర్జాతీయ వేదికపై కూడా తమ సత్తా చాటుతారని అభిమానులు ఆశిస్తున్నారు. భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే జనవరి 11, ఆదివారం నాడు జరగనుంది. ఈ మ్యాచ్ సిరీస్‌ను ప్రారంభిస్తుంది. రెండు జట్లు విజయంతో ప్రారంభించాలని చూస్తున్నాయి.భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే జనవరి 11, ఆదివారం నాడు జరగనుంది. ఈ మ్యాచ్ సిరీస్‌ను ప్రారంభిస్తుంది. రెండు జట్లు విజయంతో ప్రారంభించాలని చూస్తున్నాయి. మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతుంది. టాస్ అరగంట ముందు అంటే మధ్యాహ్నం 1:00 గంటలకు వేస్తారు.భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే తొలి వన్డే మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షంగా ప్రసారం చేస్తారు. అభిమానులు స్టార్ స్పోర్ట్స్ 1 ఛానెల్‌లో ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడవచ్చు. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన ఇటీవలి వన్డే మ్యాచ్‌ల గురించి మాట్లాడితే, టీమ్ ఇండియాదే పైచేయిగా ఉంది. గత ఐదు వన్డే మ్యాచ్‌లలో భారత్ అన్ని మ్యాచ్‌లను గెలిచింది, కొన్ని విజయాలు కూడా పెద్ద తేడాతో నమోదయ్యాయి.



# చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్

ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ చరిత్ర సృష్టించింది. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో అత్యధిక పరుగులు బాదిన భారత క్రికెటర్‌గా నిలిచింది. తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో 20 పరుగులు చేసిన హర్మన్ ఈ రికార్డు సాధించింది. ఈ క్రమంలోనే యంగ్ బ్యాటర్ షఫాలీ వర్మను హర్మన్ అధిగమించింది.నవీ ముంబయి వేదికగా ముంబయి- ఆర్సీబీ మ్యాచ్‌తో ఈ ఎడిషన్ డబ్ల్యూపీఎల్ షురూ అయ్యింది. ఈ మ్యాచ్‌లో ముంబయి తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఇందులో హర్మన్ దూకుడుగా ఆడే క్రమంలో 20 పరుగులకు పెవిలియన్ చేరింది. అయితే అంతకంటే ముందే 15 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద హర్మన్ ఈ ఘనత అందుకుంది. దీంతో హర్మన్ (871 పరుగులు) డబ్ల్యూపీఎల్‌లో అత్యధిక పరుగుల సాధించిన భారత క్రికెటర్‌గా నిలిచింది. ఆమె తర్వాత దిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ షఫాలీ వర్మ (865 పరుగులు) రెండో స్థానంలో కొనసాగుతోంది.కాగా, 2023లో డబ్ల్యూపీఎల్ ప్రారంభమైంది. ఇందులో హర్మన్ ఇప్పటిదాకా 28 మ్యాచ్‌ల్లో 39.59 సగటుతో 871 పరుగులు చేసింది. ఇందులో 8 హాఫ్ సెంచరీలు నమోదు చేసింది. 95 పరుగులు అత్యధిక స్కోర్‌గా ఉంది. అటు షఫాలీ వర్మ 27 మ్యాచ్‌ల్లో 36 సగటుతో 865 పరుగులు చేసింది. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే ఓవరాల్‌గా ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన లిస్ట్‌లో నాట్ సీవర్ టాప్‌లో ఉంది. ఆమె 30 మ్యాచ్‌ల్లో 1031 పరుగులు చేసింది. అలాగే ఈ టోర్నీలో ఇప్పటిదాకా 1000 రన్స్ మార్క్ అందుకున్న ఏకైక క్రికెటర్ కూడా నాట్ సీవరే. ఇదే మ్యాచ్‌లో ఆర్సీబీ బౌలర్ లారెన్ బెల్ కూడా అరుదైన ఘనత సాధించింది. బుల్లెట్‌లాంటి బంతులతో ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టడంలో సక్సెస్ అయ్యింది. ఆమె నాలుగు ఓవర్ల స్పెల్‌లో 3.50 ఎకనామీతో 14 పరుగులే ఇచ్చి 1 వికెట్ తీసుకుంది. ఇందులో ఒక మెయిడెన్ కూడా ఉండడం విశేషం. అలాగే తన స్పెల్‌లో ఏకంగా 19 బంతులను డాట్ బాల్స్‌గా మలిచింది.ఈ క్రమంలోనే లారెల్ అద్భుత ఘతన అందుకుంది.



# నేను డాక్టర్‌ని.. సిస్టర్‌ను కాను

## విలేకరికి శ్రీలీల ఫన్నీ రిప్లై

టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల ప్రస్తుతం తన కోలీవుడ్ డెబ్యూ మూవీ 'పరాశక్తి' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్ సరసన ఆమె నటించిన ఈ చిత్రం శనివారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ చిత్ర ప్రమోషన్స్ కోసం కేరళలోని కొచ్చికి శ్రీలీల వెళ్లగా.. అక్కడ జరిగిన ప్రెస్ మీట్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. సినిమా ప్రమోషన్స్ సందర్భంగా ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను ఫ్లర్ట్ చేస్తూ సరదాగా అడిగిన ప్రశ్నలు, దానికి ఆమె ఇచ్చిన క్యూట్ రియాక్షన్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను పలకరిస్తూ మీకు తమిళం వచ్చా అని అడగగా, ఆమె అవును వచ్చు అని సమాధానమిస్తుంది. అనంతరం ఆ రిపోర్టర్ శ్రీలీల అందాన్ని పొగుడుతూ.. మిమ్మల్ని మొదటిసారి నేరుగా చూస్తున్నాను, మీరు చాలా అందంగా ఉన్నారు అని చెప్పడంతో ఆమె ఒక్కసారిగా సిగ్గుపడుతూ నవ్వేశారు. అయితే వెంటనే ఆ రిపోర్టర్ ట్విస్ట్ ఇస్తూ.. మీరు నాకు ఒక సిస్టర్ లాగా అనిపిస్తున్నారు అని అనడంతో, శ్రీలీల తనదైన శైలిలో.. తాను మెడికల్ స్టూడెంట్ అన్న విషయాన్ని గుర్తు చేస్తూ.. నేను డాక్టర్‌ను, సిస్టర్‌ను (నర్సును) కాదు అంటూ చమత్కరించారు. శ్రీలీల ఇచ్చిన ఈ ఫన్నీ కౌంటర్‌తో అక్కడ నవ్వులు పూశాయి. ప్రస్తుతం ఈ క్యూట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# నాన్నే నా దేవుడు..

## తండ్రిపై ప్రేమను చాటుకున్న అల్లు అర్జున్




ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ 77వ పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమారుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు. తన జీవితంలో దేవుడికి అత్యంత దగ్గరైన వ్యక్తి తన తండ్రేనంటూ ఆయనపై ఉన్న ప్రేమను, గౌరవాన్ని చాటుకున్నారు. ఈ మేరకు తన తండ్రితో కలిసి కొత్తగా ప్రారంభించిన అల్లు సినిమాస్ వద్ద దిగిన ఒక అందమైన ఫొటోను అల్లు అర్జున్ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. "పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న. నా జీవితంలో దేవుడికి అత్యంత దగ్గరైన వ్యక్తి మీరే. మీరు ఎల్లప్పుడూ ఆనందంగా జీవించాలి" అని తన పోస్టులో పేర్కొన్నారు.

గీతా ఆర్ట్స్ వ్యవస్థాపకుడిగా అల్లు అరవింద్ టాలీవుడ్‌లో అత్యంత విజయవంతమైన నిర్మాతల్లో ఒకరిగా పేరుగాంచారు. ఆయన నిర్మించిన చిత్రాలలో 'పసివాడి ప్రాణం', 'జల్సా', 'గజని', 'మగధీర', 'సరైనోడు', 'అల వైకుంఠపురములో' వంటి ఎన్నో బ్లాక్‌బస్టర్లు ఉన్నాయి. ఇక అల్లు అర్జున్ కెరీర్ విషయానికొస్తే, ఆయన ప్రముఖ దర్శకుడు సుకుమార్ దర్శకత్వం వహించిన 'పుష్ప 2: ది రూల్ణ చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం ఆయన పలు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. దర్శకుడు త్రివిక్రమ్‌తో కలిసి ఒక పౌరాణిక చిత్రంలో నటించనుండగా, ఇది 2027 ఫిబ్రవరిలో సెట్స్ పైకి వెళ్లనున్నట్లు సమాచారం. దీంతో పాటు 'పుష్ప3' సుకుమార్ దర్శకత్వంలో రానుంది. అలాగే స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో ఓ భారీ చిత్రంలో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది.

# టిక్కెట్ల ధరల పెంపునకు సర్కార్ గ్రీన్ సిగ్నల్

## 12 వస్తోన్న మనశంకరవరప్రసాద్ గారు




'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో స్పెషల్ ప్రీమియర్‌తో పాటు, టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జనవరి 11న స్పెషల్ ప్రీమియర్‌కు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ షో టికెట్ ధరను రూ.600గా నిర్ణయించింది. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య షోను ప్రదర్శించాల్సి ఉంటుంది. జనవరి 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు సింగిల్ స్క్రీన్‌లో రూ.50 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.100 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని తెలుపుతూ జీవో జారీ చేసింది. ఈ చిత్రం టికెట్ ధరలు పెంచుకునేందుకు ఇప్పటికే ఏపీలో గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అక్కడ స్పెషల్ ప్రీమియర్ షో టికెట్ ధర రూ.500 కాగా (జీఎస్టీతో కలిపి).. సింగిల్ స్క్రీన్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.125 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశాన్ని ఏపీ ప్రభుత్వం కల్పించింది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్నారు.




## ప్రజల జేబులు కొల్లగొట్టిన రాజాసాబ్

# తొలిరోజే 112 కోట్లు వసూళ్లు

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో రూపొందిన హారర్ కామెడీ చిత్రం 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ సినిమా మొదటి రోజు వసూళ్లపై చిత్రబృందం తాజాగా స్పందించింది. ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. దీంతో ఈ సినిమా తొలి రోజున ప్రపంచవ్యాప్తంగా రూ. 112 కోట్ల మార్కును దాటేసి సరికొత్త రికార్డులను నెలకొల్పింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. బాహుబలి 2, సాహో, ఆదిపురుష్, సలార్, మరియు కల్కి చిత్రాల తర్వాత ప్రభాస్ ఖాతాలో చేరిన ఆరో రూ. 100 కోట్ల ఓపెనర్ ఇది. దీంతో ఇండియాలో ఈ ఘనత సాధించిన ఏకైక హీరోగా ప్రభాస్ చరిత్ర సృష్టించారు. తెలుగు రాష్ట్రాల్లో రూ. 58 కోట్ల వసూళ్లను సాధించగా.. కర్ణాటక / ఇతర రాష్ట్రాలలో రూ. 18 కోట్లు, ఓవర్సీస్‌లో రూ.36 కోట్లు రాబట్టినట్లు సమాచారం.

------

# 'శ్రీనివాస మంగాపురం' ఫస్ట్ లుక్

## ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి టాలీవుడ్‌లోకి జయకృష్ణ ఎంట్రీ

సూపర్ స్టార్ మహేశ్ బాబు కుటుంబం నుంచి మరో హీరో టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నాడు. మహేశ్ బాబు అన్నయ్య, దివంగత నటుడు రమేశ్ బాబు కుమారుడు ఘట్టమనేని జయకృష్ణ హీరోగా ఎంట్రీ ఇస్తుండడం తెలిసిందే. జయకృష్ణ నటిస్తున్న తొలి చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను మహేశ్ బాబు శనివారం సోషల్ మీడియా వేదికగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయకృష్ణకు, చిత్ర బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. "'శ్రీనివాస మంగాపురం' ఫస్ట్ లుక్ విడుదల చేయడం సంతోషంగా ఉంది. హీరోగా పరిచయమవుతున్న జయకృష్ణకు ఆల్ ది బెస్ట్. బలమైన టీమ్, ఆసక్తికరమైన ఆరంభం.. చిత్ర యూనిట్ మొత్తానికి నా శుభాకాంక్షలు" అని మహేశ్ బాబు తన పోస్టులో పేర్కొన్నారు. ఈ చిత్రానికి '=ళ 100' ఫేమ్ అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. వైజయంతీ మూవీస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, సీకే పిక్చర్స్ వంటి ప్రఖ్యాత నిర్మాణ సంస్థలు ఈ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉన్నాయి. ఘట్టమనేని మూడో తరం వారసుడి ఎంట్రీ, దానికి తోడు ఇంత పెద్ద టీమ్ తోడవ్వడంతో సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయి.



# సంక్రాంతికి అమెజాన్‌లో దండోరా రిలీజ్




తెలంగాణ పల్లెటూరి నేపథ్యం, కుల వివక్ష వంటి సున్నితమైన సామాజిక అంశంతో తెరకెక్కిన 'దండోరా' చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమాపై, విడుదలకి ముందు నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని పెంచాయి. అయితే థియేటర్‌లలో అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం జనవరి 14 నుంచి తెలుగుతో పాటు తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతుంది. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించగా.. మురళీకాంత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తెలంగాణలోని తుళ్లూరు అనే గ్రామం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఆ ఊరిలో కుల వివక్ష వేళ్లూనుకుపోయి ఉంటుంది. ఎంతలా అంటే, తక్కువ కులానికి చెందిన వారు మరణిస్తే వారి అంత్యక్రియలు కూడా ఊరికి దూరంగా, ఎవరికీ కనిపించని చోట నిర్వహించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అగ్ర కులానికి చెందిన రైతు శివాజీ (శివాజీ) హఠాత్తుగా మరణిస్తాడు. అయితే కొన్ని కారణాల వల్ల ఆయన శవాన్ని అగ్రకుల స్మశాన వాటికలో దహనం చేయడానికి వీల్లేదని ఆ కుల పెద్దలు అడ్డుతగులుతారు. దీంతో తన తండ్రికి గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించాలని కొడుకు విష్ణు (నందు), కూతురు సుజాత (మనికా చిక్కాల), ఊరి సర్పంచ్ (నవదీప్) కలిసి పోరాటం మొదలుపెడతారు. అయితే సొంత కులమే శివాజీని ఎందుకు వెలివేసింది? తక్కువ కులానికి చెందిన రవి (రవికృష్ణ) హత్యకు, ఈ కుల రాజకీయాలకు సంబంధం ఏంటి? వేశ్య శ్రీలత (బిందుమాధవి) పాత్ర శివాజీ జీవితాన్ని ఎలా మార్చింది? చివరికి శివాజీ అంత్యక్రియలు సజావుగా సాగాయా లేదా? అనేదే మిగతా కథ.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613